సమాలోచన / గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
14-9-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 225, పేజీలు : 10+4 వెల : 6.50

మరో వెయ్యి కోట్ల రుణం తీసుకున్న సర్కార్ 2లో

అటార్నీ జనరల్‌గా మళ్లీ ముకుల్ రోహత్గి 5లో

# మళ్లీ గోదావరి ఉగ్రరూపం

- ధవళేశ్వరం ఆనకట్టకు వరదతాకిడి
- జలదిగ్బంధంలో విలీన మండలాలు

**రాజమహేంద్రవరం సిటీ, ప్రభాతవార్త బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మళ్లీ ధవళేశ్వరం ఆనకట్ట వద్ద వరద తాకిడి మొదలైంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతున్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వెల్లడించింది. దీంతో ధవళేశ్వరం ఆనకట్ట వద్ద ప్రస్తుతం మంగళవారం 10.04 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు సముద్రంలోకి విడిచిపెట్టారు. అంతేగాకుండా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. పూర్తి స్థాయిలో వరద తగ్గేవరకూ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

### పునరావాస కేంద్రాలకు తరలివెళ్తున్న బాధితులు

**కూనవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో మళ్లీ గోదావరి, శబరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. విలీన మండలాలైన కూనవరం, విఆర్‌పురం, చింతూరు, ఎటపాకలు జలదిగ్బంధనంలో కొనసాగుతున్నాయి. ప్రధాన రహదారులలో వరద నీరు చేరడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. గ్రామానికి...గ్రామానికి మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూనవరంలో గోదావరి నీటిమట్టం రెండవ ప్రమాద హెచ్చరిక 48 అడుగులకు దాటి మూడో ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో వరద నీటిమట్టం మూడో ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉండటం గమనర్హం. గత జూలై, ఆగష్టు నెలల్లో రెండు పర్యాయాలు వరదలు రావడం విలీన మండలాల ప్రజలకు తీవ్ర ఆస్తినష్టంత కొల్పోవడం జరిగింది. గత రెండు పర్యాయాలు సంభవించిన వరదలతో వందల కోట్ల ఆస్తినష్టం సంభవించడంతో పాటు అన్ని కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి ఉన్నాయి. మళ్లీఇప్పుడు వరదలు ≫2


ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉధృతి

# విభజన సమస్యలపై చర్చిద్దాం..రండి!



- ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కేంద్రహోంశాఖ పిలుపు
- 27న కీలక సమావేశం
- ముఖ్యంగా విద్యుత్ బకాయిలపై చర్చించే అవకాశం



**విజయవాడ,సెప్టెంబరు13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,తెలంగాణ రాష్ట్రాల నడుమ విభజన సమస్యలపై ఈ నెల 27న కేంద్రం హోంశాఖ కీలక సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహించనున్నది.ఈ సమావేశానికి ఉభయ తెలుగు రాష్ట్రాల అధికార యంత్రంగానికి కేంద్ర అంతరంగిక శాఖ సమాచారాన్ని అందించింది.ఈ సమావేశానికి సమస్యల చిట్టాతో రెండు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను హాజరు కావాలని ఆదేశించింది.2014లో ఏపీ నుంచి తెలంగాణ విడిపోయింది.ఈ రాష్ట్ర విభజన సమయంలో రూపొందించిన చట్టాన్ని అనుసరించి ఏపీ పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తోంది.తమకు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.ఈ క్రమంలో తెలంగాణాకు విభజన చట్టం మేరకు తమకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని,నిధులు ఇవ్వాలని కోరుతుంది.ఈ దశలో ఈ నెల 27న కేంద్ర హోంశాఖ నిర్వహించే సమావేశంలో విభజన చట్టం షెడ్యూల్డ్ 9,10లోని ఆస్తుల పంపకాలపైన బేటీ చర్చించనున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది.ఉభయ రాష్ట్రాల నడుమ ఆర్థికం పరంగాను సమస్యలు నెలకొన్నాయి,తెలంగాణా ప్రభుత్వం చెల్లించాల్సి విద్యుత్తు బకాయిల బిల్లులపై ఏపీ ప్రభుత్వం పట్టుబడుతుంది.తమకు తెలంగాణా విద్యుత్తు బకాయిలు రూ.6వేలకోట్లుకు పైగా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.దీనిపై కేంద్రం స్పందించి ఏపీ విద్యుత్తు బిల్లులు చెల్లించాలని ఆదేశించింది.అయితే తెలంగాణ ప్రభుత్వం ఏపీనే తమకు రూ.17వేలకోట్లు పై చిలుకు బకాయిపడిందనే వాదన తెరమీదకు తెచ్చింది.ఈ వివాదం పరిష్కారంగాని అంశాలు అధికంగా ఉండటంతో కేంద్ర హోంశాఖ ≫2

# గ్రామాల్లో వైద్యవ్యవస్థ పటిష్ఠం

- అన్ని వైద్య కళాశాలల్లో ప్రత్యేక కేన్సర్ విభాగాలు
- విజయవాడ, అనంతపురం, కాకినాడ, గుంటూరు బోధనాస్పత్రుల్లో లైనాక్ మెషీన్లు
- శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలులో లైనాక్ బంకర్ పనులకు ఆమోదం
- వైద్యఆరోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష



**విజయవాడ, సెప్టెంబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో క్యాన్సర్ నివారణ చికిత్సల కోసం ప్రత్యేక వైద్య విభాగాలను ఏర్పాటు చేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మెడికల్ కాలేజీలన్నింటిలోని ఆయా ప్రత్యేకం వైద్యనిపుణులను నియమిసా_మన్నారు.గ్రామాల్లో వైద్య,ఆరోగ్య వ్యవస్థను పటిష్ఠం చేసే క్రమంలో అమలు చేయనున్న ఫ్యామిలీ వ్యవస్థకు సంబంధించి పర్యవేక్షణకు జిల్లాల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు.రాష్ట్రంలో రక్తహీనత సమస్యను ఏడాదిలోగా నివారించేందుకు కార్యచరణ జరుగుతుందన్నారు.వైద్యం,ఆరోగ్య విభాగాలపై మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సంబంధిత శాఖ మంత్రి,అధికారులతో ముఖ్యమంత్రి జగన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మెడికల్ కాలేజీలో ప్రత్యేక వైద్యనిపుణతా విభాగాలుండాలన్నారు.క్యాన్సర్‌కు వైద్యచికిత్స అందే రీతిలో ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా ఆయా మెడికల్ కాలేజీల్లో అంకాలజీ విభాగాలుండాలన్నారు.ఇవన్ని ఆధునీక వైద్య సదుపాయాలను అందించే స్థితిలో బలోపేతం కావాలన్నారు. విజయవాడ,అనంతపురం, కాకినాడ,గుంటూరు బోధనాస్పత్రుల్లో నాలుగు లైనాక్ మెషీన్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీకాకుళం, నెల్లూరు,ఒంగోలు వైద్యకేంద్రాల్లో లైనాక్ బంకర్ పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.ఏడు వైద్యకళాశాలల్లో క్యాన్సర్ విభాగాల ఆధునీకరణ,బలోపేతానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కొత్తగా నిర్మించే మెడికల్ కాలేజీల్లోను అత్యాధునీక క్యాన్సర్ విభాగాల ఏర్పాటు చేయాలన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదరుయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.ఆస్పత్రుల్లో నాడు, నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి ≫2

## అమరావతి అసైన్డ్ భూముల కేసులో ఐదుగురు అరెస్ట్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి అసైన్డ్‌భూముల వ్యవహారా నికి సంబంధించి సీఐడీ అధికారులు ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసారు.మంగళవారం సీఐడీ అధికారులు తెలిపిన సమాచారాన్ని అనుసరించి అమరావతిలో 89.8 ఎకరాల అసైన్డ్ భూములను కొందరు కొనుగోలు చేసారు.మాజీ మంత్రి పొంగూరు నారాయణ బంధువుల, పరిచయస్తులు పేరుతో వేర్వేరు సర్వే నెంబరుల్లో అసైన్డ్ భూమి కొనుఓలు చేసారని అభియోగించింది.ఈ కేసుకు సంబంధించి కొల్లి శివరాం, గట్టెం వెంకటేశ్, చిక్కాల విజయసారధి,బడే ఆంజనేయులు, కొట్టి దొరబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేసారు.ఇప్పటికే అమరావతి మాస్టర్ ప్లాన్,ఇన్నర్ రింగురోడ్డు అలైన్‌మెంట్‌లో అక్రమాలకు సంబంధించి ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసుల్లో పురపాలకశాఖ మాజీ మంత్రి పొంగూరు నారాయణకు రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు, మరో నిందితుడు హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ అంజనీకుమార్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 61.44 కోట్లు
మరణాలు-65.18 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 4,355
మరణాలు - 6

**తెలంగాణలో**
తాజా కేసులు- 129
మృతులు -0

# రాజధానిపై మళ్లీ రచ్చ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజధానిపై మళ్లీ తెలుగుదేశం పార్టీ రచ్చ మొదలుబెట్టిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిపై మళ్లీ తెలుగుదేశం రచ్చ మొదలు పెట్టిందన్నారు. ఎవరిపైనా ఆధారపడకుండా ఉద్యమాలు, ఆందోళనలు చేపట్టలేని నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఇప్పుడు అదే పద్ధతిన నడుస్తోందన్నారు. ఉత్తరాంధ్ర అరసవిల్లి సూర్య దేవాలయానికి కాలినడకన బయల్దేరిన అమరావతి రైతులను అడుపెట్టుకుని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం టీడీపీ అస్త్రాలు ప్రయోగిస్తోందన్నారు. అమరావతిలోని రాజధాని పరిపాలనా భవనాలను రూ.2000 కోట్లతో పూర్తి చేస్తే అంతా సర్థుకుంటుందని చెబుతోందని తెలుగుదేశం ఎలాగు ఇప్పుడు అమరావతి నుంచి అన్ని పాలనా కార్యకలాపాలు సాగుతున్నాయని కాబట్టి ఈ ఒక్క పని చేస్తే చాలు అన్నట్లు చంద్రబాబు పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని బతిమాలే ధోరణిలో మాట్లాడుతోందన్నారు. నిజానికి, అమరావతిలో స్థానిక రైతులు, ప్రజలు పరిపాలనా భవనాలు, రాజధాని మౌలిక సౌకర్యాలకు కొత్తగా వచ్చిన ముప్పు ఏమీ లేదని, హైకోర్టు, చట్టసభలు, ఏపీ సచివాలయం, రాజ్‌భవన్, ఇతర ప్రభుత్వ విభాగాలు మామూలుగా పని చేస్తున్నాయన్నారు. ఇంతటి ప్రశాంత వాతావరణంలో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు దేని గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. వారికి ప్రభుత్వం నుంచి జరిగే చెల్లింపులు సాధారణ స్థాయిలోనే కొనసాగుతున్నప్పుడు వారిలో అనుమానాలు, అలజడి అవసరమని పేర్కొన్నారు.


వారి ఆందోళనకు 2015 శంకుస్థాపనలోనే మూలాలు
వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి

**శంకుస్థాపనకు 7 ఏళ్లు నిండుతున్నా.. సంక్షోభానికి బాధ్యత చంద్రబాబుది కాదా?:** ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం 2014 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని హోదాలో విభజిత ఏపీకి పదేళ్లు ఉపయోగపడాలని స్పష్టంగా ఉందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు. అయినా అన్నేళ్లు ఉమ్మడి రాజధానిలో ఎందుకన్నట్లు కొత్త సొంత రాజధాని నిర్మాణానికి దాదాపు ఏడేళ్ల క్రితమే శంకుస్థాపన చేయించారని, అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు. మొదట హైదరాబాద్ నగరంలో పదేళ్లు ఉండవచ్చు కదా అనే ధీమాతో ఏపీకి సొంత రాజధాని గురించి చంద్రబాబు వెంటనే ఆలోచంచలేదన్నారు. తెలంగాణా కౌన్సిల్ ఎన్నికల్లో అనవసరంగా వేలు పెట్టి చేయి కాల్చుకున్నారాయన. దీంతో హడావుడిగా అమరావతిలో నిర్మాణం ప్రారంభించారన్నారు. అత్యంత ఆధునిక రాజధాని కోసం పెట్టుబడులు ఆకర్షించడానికి సింగపూర్ పేరు ఎంత వాడుకున్నా బాబు ప్రాజెక్టు ముందుకు ≫2


మీడియాతో మాట్లాడుతున్న జలవనరుల శాఖ మంత్రి అంబటిరాంబాబు

# జలయజ్ఞం పూర్తి చేసి జాతికి అంకితం

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబంటి

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో(ఆన్‌గోయింగ్) ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జలవనరుల శాఖకు దిశా నిర్ధేశం చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేయడంతో క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను తనిఖీ చేయడానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్‌ను మంగళవారం మంత్రి పరిశీలించారు. ముందుగా ఆయన జలవనరుల శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు. అదే విధంగా రోప్ తెగిన పదవ గేటును,హెడ్‌రెగ్యూలేటర్ పైభాగంలో వున్న గేట్ల ఆపరేటింగ్ సిస్టమ్స్, రోప్ రోలర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిఎం ఆదేశాల మేరకు సోమవారం వెలుగొండ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్, బానుకచెర్ల క్రాస్ రెగ్యూలేటర్, అవుకు రిజ్వార్లను పరిశీలిస్తున్నామన్నారు. జలయజ్ఞంలో భాగంగా దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనులు 2009 వరకు శరవేగం సాగాయన్నారు.ఆయన హఠాన్మరణంతో ప్రాజెక్టులకు గ్రహణం పట్టిందన్నారు. ఎన్నో యేళ్ళుగా నీటిలో వున్న గేట్లు సహజంగానే తుప్పు పడుతాయని, ఈ తప్పు తాము చేసినట్లు తమ అధికారులపై మోపడం సమజసంగా లేదన్నారు. ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించిన అనంతరం నివేధికలను ముఖ్యమంత్రికి సమర్పించడం జరుగుతుందన్నారు. జలయజ్ఞంలో పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి సిఎం జగన్ చేతుల మీద జాతికి అంకితం చేస్తామన్నారు.

**మంత్రి అంబటికి ఘనస్వాగతం:** మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యూలేటర్ వద్ద రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటిరాంబాబు, ఎమ్మెల్యేలు శిల్పాచక్రపాణిరెడ్డి, తొగూరు ఆర్థర్, జిల్లా కలెక్టర్ మనిజీర్ జిలాని సామూన్‌లకు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిఈ కబ్బీర్‌భాష, రాయలసీమ రిజియన్ క్వాలికంట్రోలర్ ఛీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, ఎస్ఈ వెంకటరమణయ్య,ఈఈ మనోహర్‌రాజు, డిఈ నాగేంద్రకుమార్, క్వాలిటి కంట్రోల్ ఈఈ రవికుమార్, డిఈ రత్న జయాకరరెడ్డి, తహాశీల్దార్లు పుల్లయ్యాయాదవ్, ఎంపిడిఓ మంజూలావాణి,ఈఓపిఆర్‌డి మణిమంజరి, ఎంపిపి సువర్ణమ్మ, జెడ్పీటిసీ జగదీశ్వరరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ సుధాకరరెడ్డి, సర్పంచ్‌లు పల్లె నిర్మలమ్మ, ప్రకాశం,బాలమద్దిలేట్టి, ఎంపిటిసీలు కృపాకర్, మోతే వెంకటమ్మ,ఉండవల్లి ధర్మారెడ్డి, సొసైటీ ఛైర్మెన్ ఈదుల నారాయణ రెడ్డి, నాయకులు శివానందరెడ్డి, దేవసాయం, ≫

# 86 పార్టీలపై ఇసి వేటు

## జాబితా నుంచి మరో 253 తొలగింపు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం గుర్తింపులేని రాజకీయ పార్టీలపై ఫోకస్ పెట్టింది. మంగళవారం కొత్తగా 86 రిజిస్టర అయిన గుర్తింపులేని రాజకీయ పార్టీలను జాబితానుంచి తొలగించింది.ఇవన్నీ కూడా మనుగడలో లేవని తేల్చింది. అంతేకాకుండా మరో 253 పార్టీలు నిరర్ధకంగాను, క్రియాశీలకంగా లేవని ప్రకటించింది. ఈ ఏడాది మేనెలనుంచి ఇప్పటివరకూ ఎన్నికలసంఘం 537 రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకుంది. ఇవన్నీ కూడా తమ లావాదేవీలు, వార్షిక నివేదికలను ఇవ్వడంలో కూడా ఘోరంగా విఫలం అయ్యాయి. సాధ్యమైనంతగా పరిశీలనలో ఇవన్నీ కూడా మనుగడలో లేవని తేలింది. ≫2

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల కష్టాలు

మొదటి పేజీ తరువాయి

సింగరేణి సంస్థలో జరిగే బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్రను పోషిస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులు, అలాటి కార్మికులను పట్టించుకోవాల్సిన అధికారులు, సింగరేణి సంస్థ వారిని గాలికొదిలేసి వారి శ్రమను దోచుకొని సమస్యలను పట్టిచుకోకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు పేరుకే గొప్పాగా ఉన్న సంస్థలో పని చేస్తున్నా ఊరు దబ్బుగా వారి బత్రుకులు తయారయ్యావి. 1991 సంవత్సరంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన సరళీకృత ఆర్థిక విధానల మూలంగా సింగరేణిపై తీవ్ర ప్రభావం చూపించాయి. ఈ క్రమంలో పర్మినేంట్ కార్మికులను తొలగించిన స్థానంలో మళ్ళీ కొత్త వారిని భర్తీ చెయ్యకుండా కాంట్రాక్టు కార్మికులను నియమించడం ఆరభించింది సింగరేణి. ఇలా సింగరేణి వ్యాప్తంగా 4 జిల్లాలోని 11 ఏరియాలో సుమారుగా 30 వేలకుపై కాంట్రాక్టు కార్మికులుగా ప్రస్తుతం పర్మినేంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహింస్తున్నారు. అయ్యితే సమ్మెలో భాగంగా ఐదోరోజు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నా ఆయా ఏరియాల్లోని నాయకులతో పాటు పలువురు కార్మికులను పోలీసులు అక్రమ అరెస్టులు చేసినప్పటికీ, ఆయా ఏరియాల్లో మిగిలిన కార్మికులు, జేఏసీ నాయకలు భారీ సంఖ్యాలో హైదరాబాద్‌కు చేరగా వారిని అక్కడి పోలీసులు కస్టడికి తీసుకొని సుందరయ్య పార్కుకు తరలించారు.

**బొగ్గు నాణ్యతలో కాంట్రాక్టు కార్మికులే...:** సింగరేణి గనుల్లోని భూగర్భంలో ఉత్పత్తి అయినా బొగ్గును ఉపరితలానికి బెల్ట్ ద్వారా తరలించడం, అక్కడి నుంచి వాహనాల ద్వారా సీఎస్‌పిలకు తరలించి అనతరం వివిధ ప్రాతాలకు రైలు ద్వారా ఎగుమతి చేస్తున్నారు. భూ గర్భంలో ఉత్పత్తి అయిన బొగ్గు బెల్ట్ ద్వారా ఉపరితలానికి తరలించడంలో, సీఎస్‌పిలలో సైతం బెల్ట్ ద్వారా బంకర్లకు బొగ్గును తరలిస్తున్నారు. బెల్ట్ ద్వారా తరలించే క్రమంలో బొగ్గులో ఎమైనా బండరాళ్లు ఉంటే వాటిని తొలగించి నాణ్యమైనా బొగ్గును వినియోగదారులకు అందిచడంలో కూడా కాంట్రాక్టు కార్మికులే కీలక పాత్రను పోషిస్తున్నారు.

**అన్ని విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులే...:** 4 జిల్లాలోని 11 ఏరియాలో సింగరేణి సంస్థలో ఇందుగలడందు లేదన్నట్లుగా పర్మినేంట్ కార్మికులతో ధీటుగా కాంట్రాక్టు కార్మికులు అన్న విభాగాల్లో పని చేస్తున్నారు. బొగ్గు ఉత్పత్తి మొదలు బొగ్గు సరఫరా, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో కాంట్రాక్టు కార్మికుల సంఖ్యా గణనీయంగా పెరిగింది. బొగ్గు ఉత్పత్తి రవాణా ఎక్స్‌ప్లోరేషన్, స్టోర్స్, సివిక్, పారిశుధ్యం, సేల్ పీకింగ్, బెల్ట్ క్లీనింగ్, రైల్వే సైడింగ్, గార్డెనింగ్, తోటమాలి, హౌస్ కీపింగ్, కన్వేయన్స్ వెహికల్ డ్రైవర్లు, ఓసీపీలో ఆపరేటర్స్, బ్లాస్టింగ్ వర్కర్స్, క్యాజువల్ లేబర్స్‌గా వివిధ పనుల స్థలాల్లో కొనసాగుతున్నారు.

**పర్మినేంట్‌కు నోచుకునేనా...:** 20 సంవత్సరాలకుపైగా సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తూ చాలీ చాలని వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందుల ఎదుర్కోంటూ కుటుంబాలను పోషింస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులు. 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గద్దెనెక్కిఏ పర్మినేంట్ చేస్తామని హామీ ఇచ్చారు.

**కానరాని హైపవర్ వేతనాలు..:** జాతీయ వేతన ఒప్పదంలో భాగంగా కాంట్రాక్టు కార్మికులు 2013 జనవరి 1 నుంచి కనీస వేతనం అన్‌స్కిల్డ్ రూ.464, సెమిస్కిల్డ్ రూ. 496, స్కిల్డ్ రూ. 524, హై స్కిల్డ్ రూ. 554, చెల్లించాల్సి ఉన్న ఈ హైపవర్ వేతనాలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో కాంట్రాక్టు కార్మికులు నోచుకోవడం లేదు కాదా, ఇకా 11.11.2021లో జరిగిన ఒప్పదం అన్‌స్కిల్డ్ రూ.950, సెమిస్కిల్డ్ రూ. 987, స్కిల్డ్ రూ. 1023, హై స్కిల్డ్ రూ. 1059, చెల్లించాల్సి ఉన్న ఈ హైపవర్ వేతనాలతో పాటు అలాగే చట్టబద్దంగా రావాల్సిన బోనస్, సీఎంపీఎఫ్, వైద్య సౌకర్యాం, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఒప్పదంలో ఉన్న కోల్ ఇండియా పరిధిలోని బొగ్గు సంస్థల్లో అమలు చేస్తున్నప్పటికీ సింగరేణిలో మాత్రం యాజమాన్యం అమలు చేయక పోవడం పట్ల అలాగే బోనస్ చట్టం 2006 ప్రకారం చెల్లించాల్సిన బోనస్ ఇంత వరకు చెల్లించడం లేదని కాంట్రాక్టు కార్మికులు మండి పడుతున్నారు.

**సంక్షేమంలో సైతం కాంట్రాక్టు కార్మికులకు మొండి చేయ్యి...:** సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి 10 శాతం కూడా నిధులు వెచ్చిచడం లేదని కాంట్రక్టు కార్మికులు కార్మిక సంఘాల నాయకులు ఆరోపింస్తున్నారు. ఇలా ప్రతి పనిలోనూ కాంట్రాక్ట కార్మికులు కీలకంగా మారి పని చేస్తున్నా వేతనాల్లో, పర్మినేంట్ కార్మికులతో పాటు తదితర సౌకర్యాల కల్పన విషయంలో మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నారు.

**30 వేలపై కార్మికులకు కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు నిల్:** బంగారు తెలంగాణాలో కాంట్రాక్టు కార్మికుల అనే వారు లేకుండా చేస్తానని చెప్పిన కేసీఆర్ సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 30 వేలకుపైగా కాంట్రాక్టు కార్మికులుగా సంస్థలో పని చేస్తున్నారు. వారికి కనీసం కల్పించాల్సిన చట్టబద్ధమైన హక్కులు కల్పిచడంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారని కార్మికుల్లోంచి, కార్మిక సంఘాల్లోంచి విమర్శలు గుప్పుమంటున్నాయి.

**ఐదో రోజు కొనసాగిన సమ్మె, ఏర్పాడుతున్న కాంట్రాక్టు కార్మికలోటు:** సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అందాల్సిన చట్టబద్ధమైన హక్కులు తదితర డిమాండ్లపై పలు కార్మిక యూనియన్లు గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నాయి. అయ్యితే ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో కార్మికుల హక్కులు అందక పోవడంతో పాటు కార్మికులు శ్రమ దోపిడికి గురై అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన ఆయా కార్మిక సంఘాల నాయకులు జేఏసీగా ఏర్పాడి గత 9 నుంచి నిరవధిక సమ్మెకు పునుకున్నాయి. దీంతో మొదటి రోజు నుంచి సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛదంగా విధలు బహిష్కరించి సమ్మెలో పాల్గోంటున్నారు. దీంతో సింగరేణి వ్యాప్తంగా కొనసాగుతున్నా సమ్మెతో కాంట్రాక్టు కార్మికుల లోటు ఏర్పాడుతుంది. ఈ సమ్మె ఇలానే మరో కొద్ది రోజులు కొనసాగితే కాంట్రాక్టు కార్మికుల హక్కులను నెవవేర్చడం కాయామని పలువురు విశ్లేషకులు అంటున్నారు.

**అయ్యా సీఎం కేసీఆర్ జరా మముల్ని చూడాయ్యా...కార్మికుడు తిరుపతి:** అయ్యా సీఎం కేసీఆర్ మేము మీరు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాటం మరువలేనిది అయ్యా. మీరు రాష్ట్ర సాధనకు ఇచ్చిన సకల జనుల సమ్మెలో మీతో పాటు మేము 47 రోజుల పాటు స్వచ్ఛదంగా పాల్గోన్నాం, ఆ సమయంలోనే కాదు, అనేక సమయాల్లో మీతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనలతో మేతో ముము నడిచాం, మన తెలంగాణ మనకు వస్తే మా సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా చాలీ చాలని వేతనాల బత్రుకులు మారుతాయని, కానీ ఇప్పటి వరకు మా బత్రుకులు మారేదు కాదా, ఇంకా ఆధ్వనంగా మారుతున్నాయి.

**పర్మినేంట్ చేయాల్సిందే..బుర్ర తిరుపతి గౌడ్:** సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను వెంటననే పర్మినేంట్ చేయాలి. సరైన వేతనాలు అమలు కాకపోవడం మూలంగా ఆర్థిక కాంట్రాక్టు కార్మికులు నిత్యవసర పెరుగుదలతో ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురైతున్నారు. అలాగే అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితి గమనించి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. వేతన ఒప్పందాల్లో భాగంగా హైపవర్ కమీటి చేసిన సిఫార్సుల ప్రకారం 2013 నుంచి ఏరియల్స్ చెల్లించి, 2021 నుంచి హైపవర్ కమీటి చేసిన వేతనాలు పర్మినేంట్ జరిగే వరకు చెల్లించాలి.

**వివక్షత చూపుతున్న సింగరేణి యాజమాన్యం...ఆకుల వెంకన్న:** సింగరేణి సంస్థ కాంట్రాక్టు కార్మికులతో అనేక రకాల పనులు చేయించుకుంటూ వారికి కనీస వేతనాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోంది. గత ఎన్నికల సందర్బంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలి. అప్పటి వరకు వేతన ఒప్పదం జేబీసీఐ ప్రకారం వేతనాలు, బోనస్ అమలు తక్షణమే చేయాలి అప్పటి వరకు నిరవధిక సమ్మె అపేది లేదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, జేఏసీ నాయకుల, కార్మికుల డిమాండ్లు: టీఆర్ఎస్ ప్రభుత్వం టీబీజీకేఎస్ ఇచ్చిన హామీ పర్మినేంట్ చేయాలి. బొగ్గు మంత్రిత్వశాఖ ఆమోదించిన హైపవర్ వేతనాలు అమోదించి హైపవర్ కమీటి వేతనాలు అమలు చేసి ఏరియర్స్ చెల్లించాలి.

పర్మినేంట్ కార్మికుల వలే వైద్య సౌకర్యం కల్పించాలి.

చట్టబద్ద బోనస్ చెల్లించాలి, పెండిగ్ బోనస్ చెల్లించాలి.

పర్మినేంట్ కార్మికుల వలే సమాన వేతనాలు (లేబర్ చట్టం) చెల్లించాలి.

సులబ్, సివిల్, స్కావెంజర్ విధులు నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక కేటగిరీ వేతనం అమలు చేయాలి.

రక్షణ పరికరాలు పూర్తి స్థాయిలో ఇవ్వాలి

క్వార్టర్ సౌకర్యం కల్పించాలి

ప్రతి సంవత్సరంకు రెండు జతల యూనిఫాం అందించాలని, తదితర డిమాండ్లపై జేఏసీ నాయకులు సమ్మెకు దిగారు.

# రెండేళ్లుగా డైరెక్టర్ (పా) పోస్ట్ ఖాళీ

మొదటి పేజీ తరువాయి

ప్రసస్తుతం సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఫైనాన్స్, డైరెక్టర్ ఆపరేషన్ , డైరెక్టర్ పిపి, ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, డైరెక్టర్ ఈఅండ్ఎంగా పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగార్థం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని శాఖలకు పేరు చెపితే వారు వారి బాధ్యతలు తెలిసిపోతుంది. మిగిలిన వారు సంస్థలో సీనియర్ జనరల్ మెనేజర్ స్థాయి అధికారులను ఎంపిక చేస్తారు. ఈ డైరెక్టర్ పోస్టలన్ని కూడా సంస్థలో విస్తరిస్తున్న ఓపెన్ కాస్ట్ గనులు, ప్రాజెక్టల నిర్వహణ కోసం బాధ్యతలు విభజించి ఆయా శాఖలను అప్పగించి సంస్థలో వారికి బాధ్యతలు అప్పగించి సంస్థ రానున్న అయిదు సంవత్సరాల కాలంలో వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. డైరెక్టర్ పా పోస్ట్ కార్మికుల సంక్షేమాన్ని ఆకాంక్షించి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కార్మికుల సంఖ్య అధికంగా ఉండటంతో డైరెక్టర్ పా అనే పదవీ బాధ్యతలు ఏర్పాటు చేశారు. 1985 డిసెంబర్ నెలలో సింగరేణి సీనియర్ పర్సనల్ జీఎం మోహన్ భగవత్‌ను నియమించారు. ఆయన హయాంలో అప్పటి కార్మికుల సంఖ్య ఒక లక్ష పది హేను వేల పైచిలుకు ఉండేది. అప్పటి కార్మికులు కూడా దాదాపుగా నిరక్షరాస్యులు కావడం వల్ల, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఒక ఐఎఎస్ అధికారి కావాలని అనుకున్న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు భావించి 1989 ఏప్రిల్ నుంచి ఒక ఐఎఎస్ అధికారిని నియమించారు. సింగరేణి సంస్థలో తొలిసారి రెండవ ఐఎఎస్ అధికారి సివిఎస్ కె.శర్మను నియమించారు. ఆయన విజయవంతంగా మూడు సంవత్సరాలు డైరెక్టర్ పా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత మరో ఐఎఎస్ అధికారి ఇంద్రజిత్ పాల్ లాంటి అధికారులు సింగరేణిలో ఆ పదవీకి వన్నె తెచ్చారు. ఆతర్వాత కాలంలో సింగరేణి సీనియర్ డైరెక్టర్ పిఎస్ కటియార్, పిటి థామస్, ఎస్‌కె.వ్యాస్ తదితరులు సమగ్రంగా వారి బాధ్యతలు నిర్వమించారు. ఆ తర్వాత కాలంలో శోభనాద్రచార్యులు, తర్వాత హీరాలాల్ సమారియా లాంటి ఐఎఎస్ అధికారి అనేక సంస్కరణలు అమలు లోకి తెచ్చారు. ఆతర్వాత ఎ.వెంకటేశ్వర్, బి.అరవింద రెడ్డి, జీఎస్‌జి అయ్యంగార్ లాంటి ఐఎఎస్, తర్వాత జెవి దత్తాత్రేయులుతోపాటు అనేక మంది సింగరేణి సీనియర్ అధికారులు, రాష్ట్రంలోని ఐఎఎస్ అధికారులు 2014 వరకు విజయ్ కనాయక్ కంపెనీలో చివరి ఐఎఎస్ అధికారిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత కాలంలో సింగరేణి సీనియర్ అధికారులు డైరెక్టర్ పా గా బాధ్యతలు నిర్వహించారు. తరువాత జె.పవిత్రన్ కుమార్ 2015 నుంచి 2018 మే నెల వరకు బాధ్యతలు నిర్వహించగా, అప్పటి నుంచి ఇప్పటి వరకు డైరెక్టర్ ఆపరేషన్స్‌గా ఉన్న ఎస్.చంద్రశేఖర్ డైరెక్టర్ ఫైనాన్స్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎన్ బలరాం నాయక్, వారి వారి శాఖలతోపాటు అదనపు బాధ్యతగా డైరెక్టర్ పా బాధ్యతను అదనంగా నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతగా అత్యంత ముఖ్యమైన శాఖను నిర్వహించక పోవడం కార్మికుల సంక్షేమం పట్ల యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నడు స్తున్న పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలో కార్మిక సంక్షేమ రంగంపై శిత కన్ను వహిస్తున్నారని కార్మిక వర్గం భావిస్తున్నారు. దాదాపు 43వేలపై చిలుకు కార్మికులు, సుమారు 2వేల మంది అధికారులున్న సింగరేణిలో మరో ఐఎఎస్ అధికారిని నియమించాలని కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గణేష్ భక్తులకు ఇక్కట్లు

మొదటి పేజీ తరువాయి

వినాయక చవితి పండుగా వస్తుందంటే చాలు మూడు నేలల ముందు నుండే నిర్వహకులు గణేష్ విగ్రహాలకు ముందుగానే మహారాష్ట్ర, కొరుట్ల, జగిత్యాల తదితర ప్రాంతాలలకు వెల్లి ఈ విదంగా ఉండాలని విగ్రాహాలు చయారు చేసే కళాకారులకు చేప్పి అడ్వాన్స్‌లు ముందుగానే ఇస్తుంటారు. పండుగకు 15 రోజుల ముందునుండే వీదులలో ఇంటింటికి చందాలకు తిరుగుతూ డబ్బులు వసులు చేస్తుంటారు. కాగా జగిత్యాల జిల్లాలో గతంలో కంటే ఈ సంవత్సరం గణేష్ విగ్రహాలు ఎక్కువగానే ఏర్పాటు చేశారు. గణేష్ మండపాల వద్ద 9 రోజులు రోజుకోక కార్యక్రమం చేస్తుంటారు. ఒక రోజు కుంకుమ పూజ, మరోరోజు హోమం, మరో రోజు అన్నదానం, ఒరోజు 108 పలహారాలతో పాటు భక్తులు బోగాలు, పూజలు తదితర కార్యక్రమాలు చేస్తుంటారు. కొందరు భక్తులు వినాయకుని దీక్ష తీసుకోని నవరాత్రులు పూజలు చేస్తుంటారు.

**సాంప్రదాయానకి విరుద్దంగా కొన్ని వ్యవహారాలు..:** ఇంతవరకు బాగానే ఉన్నప్పటికి కొన్ని ప్రాంతాలలో గణేష్ మంటపాల ప్రాతంలో వేనుక, కొంత దూరంలో జూదం ఆడడం, అష్ట చెమ్మలు ఆడడం చేస్తుంటారు. ఇది ఏమాత్రం సరి కాదు హిందు సాంప్రదాయానికి విరుద్దం. కొన్ని ప్రాంతాలలో సంప్రదాయానికి విరుద్దంగా వ్యవహరిస్తు పండగల గొప్పతనాన్ని కించ పరిచే విదంగా వ్యవహరిస్తున్నారు.

**గతంలో కంటే ఈ సంవత్సరం విగ్రహాలు ఎక్కువగా ఏర్పాటు..:** గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గణేష్ విగ్రహాలు జగిత్యాలలో సుమురు 560 పైనే గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. నవరాత్రులు పూజల అనంతరం రెండు రోజలు శుక్రవారం, శనివారం గణేష్ విగ్రహాలను నిమంజ్జనం చేశారు. మొదటి రోజు శుక్రవారం 202 విగ్రహాలు నిమంజ్జనం కాగా రెండవ రోజు శనివారం 400 పైననే విగ్రహాలు చింతకుంట చేరువులో నిమంజ్జనం చేశారు.

**రెండువ రోజు నిమంజ్జన కార్యక్రమంలో ఇబ్బందులు...:** రెండవ రోజు గణేష్ నిమంజ్జన కార్యక్రమంలో గణేష్ భక్తులు, యువకులు , బ్యాండ్ వాళ్ల అనేక ఇబ్బందులు పడ్డారు. గతంలో ఎప్పుడైన గణేష్ నిమంజ్జన కార్యక్రమంలో రెండు రోజులు మద్యం షాపులు బంద్ ఉండేవి కాని ఈ సంవత్సరం ఎందుకోగాని మొదటి రోజు శుక్రవారం మద్యం షాపులు బందు ఉండగా , రెండవ రోజు శనివారం ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు మద్యం షాపులు తెరిచి ఉండడంతో మద్యం ఎక్కువగా అమ్ముడు అనేక సమస్యలు ఎదురైనాయి.

**మండపాలవద్దకు వెల్లని పోలీసులు..:** గతం లో పోలీసులు గణేష్ మండపాలవద్దకు మూడు, నాలుగు సార్లు వచ్చి గణేష్ మంటప, కమిటి నిర్వహకులతో మాట్లాడి త్వరగా గణేషుని తీసుకెల్లండని పురమాయించేవారు. దీంతో కొన్ని ప్రాంతాలలో గణేష్ శోభయాత్ర ముందుగానే ప్రారంభం అవుతుండేది. దీంతో రాత్రి 12 గంటల వరకు 200 పైన విగ్రహాలు నిమంజ్జనం పూర్తి కావచ్చేవి. కాని ఈ సంవత్సరం ఎందుకోగాని గణేష్ మంటపాల వద్దకు పోలీసులు వెల్లక పోవడంతో నిర్వహకులు గణేషుడిని ట్రాక్టర్‌లో పెట్టి రాత్రి 12 గంటల వరకు శోభ యాత్ర ప్రారంభం కాలేదు. కొన్ని ప్రాంతాలలో తెల్లవారి 4 గంటల వరకు డ్యాన్స్‌లు చేస్తు ఉండడం గమనార్హం. రాత్రి 12 గంటల వరకు 50లోపు విగ్రహాలు మాత్రమే చింతకుంట చేరువులో నిమంజ్జనం చేశారు. దీనికి తోడుగా రాత్రి తీవ్రంగా వర్షం పడడంతో అలస్యం కాగా, గణేష్ విగ్రహాలు తహశీల్ చౌరస్తా వద్దకు వచ్చేసరికి రాత్రి రెండు కావడంతో పోలీసులు లాటీలకు పని చేప్పవలసి వచ్చింది. రాత్రి అయినదని బ్యాండ్ వాల్లను టవర్ ప్రాంతానికి వెల్లనియక పోవడంతో గణేష్ నిర్వహణ కమిటి భక్తులకు పోలీసులకు మద్య వాగ్యదం జరిగింది. కొందరు మద్యం సేవించిన యువకులు పోలీసులపై కి దుసుకు రావడం, దురుసుగా ప్రవర్తించడం, కేకలు వేయడం, బూతు పదజాలంతో తీట్టడంతో పోలీసులు లాటిలకు పని చేప్పి, కొందరని పోలీస్‌స్టేషన్ తరలించారు. కొందరు యువకులు అతిగా మద్యం సేవించి పోలీసుల పైకి చిందులు వేశారు. కొందరు యువకులు మాత్రం వారికి సంభందించిన కౌన్సిలర్ నుండి మొదలు కోని ఎమ్మెల్యే వరకు పరిచయాలు ఉన్నవారు ఫోన్‌లు చేస్తు పోలీసులు ఇలా చేస్తున్నారని చేప్పడంతో మా పిల్లలను ఎమి అనవద్దని వారు పోలీసులకు చెప్పడంతో పోలీసులు ఎమి చేయలేక చూస్తుఉండి పోయారు. రాబోయో రోజులలో ఎన్నికల ఉన్న దృష్ట్య ప్రజా ప్రతినిదులు యువకులను ప్రోత్సహించడం గమనార్హం. అంతే కాకుండా 10 నుండి 16 ఫిట్ల పైన 200 గణేష్ విగ్రహాలు ఉండడం, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వైర్లను పైకి సరి చేయక పోవడంతో శోభయాత్రకు తీవ్ర అలస్యం అయింది. దీంతో నిమంజ్జన కార్యక్రమం ఉదయం 8 గంటల వరకు పూర్తి కాలేదు. ఎది ఎమైన ఈ సంవత్సరం గణేష్ విగ్రహాలు ఎక్కువ ఏర్పాటు చేయండం, మద్యం షాపులు ఒక రోజు మాత్రమే మూసి రెండవ రోజు తెరిచి ఉంచడం, విద్యుత్ శాఖ అదికారులు విద్యుత్ వైర్లు పైకి సరిచేయక పోవడం, పోలీసులు గణేష్ మండపాల వద్దకు వచ్చి త్వరగా తరలించమని నిర్వహకులకు తెలుపక పోవడం తదితర అనేక సమస్యలతో గణేష్ శోభయాత్రలో భక్తులు అనేక ఇక్కట్లు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



## మ్యాడంపల్లిలో యువకుడు ఆత్మహత్య

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో మహేష్ అనే యువకుడు మంగళవారం తెల్లవారుజామున రావి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మల్యాల పోలీసులు తెలిపారు. గత కొద్దిరోజులుగా మానసిక స్థితి సరిగా లేని యువకుడు మనస్తాపంచింది. జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు. ఈమేరకు మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్యాల పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముందస్తు రెడ్డి సంఘం నేతల అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర రెడ్డి ఐక్య వేదిక పిలుపు మేరకు ఛలో అసెంబ్లీ ముట్టడి మంగళ వారం ఉన్నం దున ముందస్తుగా ఓసి జెఏసి మండల అధ్యక్షులు నల్ల కొండాల్ రెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు మూల పుల్లారెడ్డి, ఓసి జాక్ మండల ఉపాధ్యక్షులు పొరెడ్డి తిరుపతి రెడ్డి, ఓసి జాక్ జిల్లా నాయకులు నాగిడి రామ్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డిలను పోలీసులు అరెస్టు చేసి స్వంత పూచికత్తుపై విడుదల చేసినట్లు రెడ్డి సంఘం నేతలు తెలిపారు.

## మూసిన నాలాలను తెరిపించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



కరీంనగర్ ప్రధాన రహదారిలోని నాలాను రోడ్డు విస్తరణలో మూసిన నాలను తెరిపించాలని నాయకులు రాగుల రాములు డిమాండ్ చేశారు. మూసిన నాలాలను తెరిపించాలని కరీంనగర్ రహదారిపై రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సంజీవయ్యనగర్ నుండి శాంతినగర్ వైపు వెళ్ళే నాలాలను రోడ్డు విస్తారణలో మూసి వేయడంతో సంజీవయ్య నగర్ కాలనిలోకి నీరు రావడంతో కాలని వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వరదలు వచ్చినప్పుడు ఇండ్లలోకి నీరు చేరుతున్నాయని అన్నారు. మూసిన నాలాను తెరవడంతో మురికి నీరు ఇండ్లలోకి కాలనీలోకి రావడం జరుగదని అన్నారు. సమస్యను కమిషనరు వచ్చి వరకు రాస్తారోక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కమిషనరు వచ్చి సమస్య అర్అండబి అధికారులతో మాట్లాడి పరిష్కర మార్గం చేస్తామని అన్నారు.

## వీఆర్ఏల ముందస్తు అరెస్టు దారుణం, బీజేపీ మద్దతు

చిగురుమామిడి, ప్రభాతవార్త



గత యాభై రోజుల నుండి శాంతియుత నిరసన, ధర్నా ద్వారా తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని వీఆర్ఏలు చేస్తున్న ధర్నా విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్ళబోతున్న వీఆర్ఏలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం దారుణమని బీజేపీ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం రోజున అరెస్టు కాబడిన వీఆర్ఏలకు సంఘీభావంగా మద్దతు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయవరమైన డిమాండ్‌లను పరిష్కరించకుండా యాభై రోజుల నుండి వినోదం చూస్తున్న ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, వీఆర్ఏలకు న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కూడా ఉద్యోగ భద్రతల కోసం ధర్నాలు రాస్తారోకోలు చేయడం బాధాకరమన్నారు. కొన్ని చోట్లల్లో గత యాభై రోజుల నుండి వేతనాలు లేక నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు కుటుంబ పోషణ నిమిత్తం ఆర్థిక లోటు, ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకొని చనిపోతున్నారని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు దుడ్డేల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ, కంది శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త



సెప్టెంబర్ 17వ తేది 1948రోజున ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రానికి నిజాం యొక్క రాక్షస పరిపాలన నుండి విముక్తి కలిగించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ సూచనల మేరకు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద పరమపూజ్య సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి, తెలంగాణ విముక్తి కొరకు అలుపెరగని పోరాటం చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు చిరుమల్ల ధనుంజయ్, మాడవేని నరేష్, మెలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, బింగి వెంకటేష్, ఆకుల రంజిత్, నవీన్, ప్రవీణ్‌సింగ్, రాజేందర్, రాజేష్, శంకర్, ప్రియాంక, మాధవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో ఇరువర్గాల ఘర్షణ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలం లోని పెగ్గెర్ల గ్రామంలో సోమవారం జరిగిన వినాయక నిమజ్జనం సంద ర్భంగా ఇరు వార్గల మధ్య జరిగిన ఘర్షణలో పలువురు కత్తిపోట్లకు గురయ్యారు. మద్యం మత్తులో ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకున్నట్లు తెలుస్తుంది. గ్రామానికి చెందిన బోజగిరి మహేష్, నలుమూల ప్రశాంత్, బోజగిరి రాజులపై మరో వర్గానికి చెందిన వ్యక్తులు దాడి చేసినట్లు ప్రచారం జరుగుతుంది. మరో వర్గానికి చెందిన చందనగిరి నరేష్, నక్క సతీష్, కోడిగంటి వెంకటేష్‌లకు సైతం గాయాలయ్యాయి. మహేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించారు. మేడిపల్లి ఎస్సైతో కలిసి కథలాపూర్ ఎస్సై రామచంద్రం సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ముగ్గురు అరెస్ట్

### - నిందితులను పట్టించిన నిఘా నేత్రాలు
### - ఒక తులం బంగారం, బైక్ స్వాధీనం
### - వివరాలను వెల్లడించిన ఎసిపి గిరి ప్రసాద్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.




చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ముగ్గురు దొంగలను కమాన్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. గుండారం గ్రామంకు చెందిన పిడుగు నర్సయ్య అనే వ్యక్తి కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు శ్రీనివాస్ వైన్స్ వద్ద ఉండగా ముగ్గురు వ్యక్తులు అతని వద్దకు వచ్చి అతనితో మాటలు కలిపి ఆయన కదలికలను గమనిస్తూ ఉండగా మద్యం కొనుగోలు చేసుకొని తన బడిపై ఇంటికి వెళ్తున్న నర్సయ్య వెనుక నుంచి ముగ్గురు వ్యక్తులు వచ్చి మెడలోని తులం బంగారం చైన్‌ను లాక్కొని పారిపోయారు. ఈ మేరకు నర్సయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న కమాన్‌పూర్ ఎస్ఐ షేక్ మస్తాన్ వైన్స్‌లో ఉన్న సిసి కెమరాల ఆధారంగా నిందితులను గుర్తించి కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు వద్ద వారిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు మంగళవారం కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కుందారపు రామక్రిష్ణ, దాసారపు అరవింద్, కమాన్‌పూర్‌కు చెందిన మోతుకూరి రమేష్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక తులం బంగారం, ఎపి 37 ఆర్ 9517 నెంబర్ గల బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరిపై గతంలో కూడా కమాన్‌పూర్, గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసులున్నట్లు చెప్పారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ షేక్ మస్తాన్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్స్ జంగలి రమేష్, నరివెడ్డి రమేష్, కొత్తూరి బాలక్రిష్ణలను గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస రావు అభినందించారు.




## వ్యక్తి ఆత్మహత్య

సైదాపూర్, ప్రభాతవార్త :



సైదాపూర్ మండలం ఎలాబోతారం గ్రామానికి చెందిన మొలుగు నర్సయ్య (50) అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు నర్సయ్య గత కొంత కాలంగా అనారోగ్యం భారిన పడి ఎన్ని ఆసుపత్రులు తిరిగిన వ్యాధి నయం కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై సోమవారం సాయంత్రం ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు నర్సయ్య వెతికగా మంగళవారం ఉదయం ఎలాబోతారం గ్రామ శివారులోని బోర్నపల్లి గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన రేకుల షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు.

## పందుల దాడిలో పంట నష్టం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



మొక్కజొన్న పంటపై అడవిపందులు దాడి చేసిన ఘటన వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం వెలుగుచూసింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం... వీర్నపల్లి మండల కేంద్రంలోని వెంకట్రాయిని చెరువు ప్రాంతంతో సామల్ల చిరంజీవి 15 గుంటల్లో మొక్కజొన్నను సాగు చేస్తున్నాడు. మంగళవారం వేకువజామున అడవిపందుల గుంపు పంటపై పడి ధ్వంసం చేశాయని తెలిపాడు. దీంతో సుమారు రూ. 20 వేల వరకు పంట నష్టం జరిగిందని కన్నీటి పర్యంతమయ్యాడు. నష్టపోయిన తనను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరాడు.

## దొంగపై నిర్బంధ ఉత్తర్వులు

కరీంనగర్‌క్రైం, ప్రభాతవార్త:



వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ దొంగపై కరీంనగర్ పోలీసులు నిర్బంధ ఉత్తర్వులు అమలు చేసినట్లు మంగళ వారం సిపి సత్య నారాయణ తెలిపారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం సర్వారెడ్డిపల్లికి చెందిన కొత్తూరు మధు అలియాస్ మల్లేషం(19) చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాన్ని వృత్తిగా ఎంచుకున్నాడు. గంగాధర, రామడుగు మండలాలలో తాళం వేసి ఉన్న ఇల్లు టార్గెట్‌గా దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగతనం చేస్తూ పట్టుబడి జైలుకు వెళ్లి వచ్చి తిరిగి దొంగతనానికి పాల్పడుతుండడంతో కరీంనగర్ జైల్లో మంగళవారం మల్లేషంకు నిర్బంధ ఉత్తర్వులు అందజేశారు. అతనిపై ఇప్పటికే నాలుగు దొంగతనం కేసులను నిందితుడిగా ఉండగా 2017 సంవత్సరంలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో సంవత్సరం జైలు శిక్ష కూడా అనుభవించాడు.

# మురుగునీరు పక్కనే అంగన్వాడి కేంద్రం చోద్యం చూస్తున్న అధికారులు

## పిల్లలు రోగాల బారిన పడితే బాధ్యులు ఎవరు..?

ఎలిగేడు,ప్రభాతవార్త :

లక్షల రూపాయలను వెచ్చించి ప్రభుత్వాలు నూతన అంగన్వాడి భవనాలను నిర్మిస్తే క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రానికి కనీస సౌకర్యాలు లేవని ముప్పిరితోట గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రం పక్కన మురుగునీరు నిలిచి పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించు కోవడంలేదని వారు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అంగన్వాడీ కేంద్రం చుట్టూ నీరు నిలిచి దోమలు ఈగలు వృద్ధి చెంది పిల్లలకు సీజనల్ వ్యాధులు ప్రబలితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లె ప్రగతి పేరుతో లక్షల రూపాయల పనులు చేశామని అధికారులు



ప్రజాప్రతినిధులు చెప్పుకోవడమే తప్ప క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడనే ఉన్నాయని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించి వారిని రోగాల బారిన పడకుండా లక్షల రూపాయలు ఖర్చు చేసి పోషకాహారం అందిస్తున్న క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో కనీస సౌకర్యాలను లేవని మురుగు నీరు చేరి పిల్లలు జ్వరాల బారిన పడితే అధికారులు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

ఎన్నోసార్లు అధికారులకు పాలకవర్గం దృష్టికి తీసుకుపోయిన చేద్దాం అని అంటున్నారు. తప్పచేయడం లేదని రక్షిత మంచినీటి పైపులు ఆ మురుగు కాలువల ప్రక్కనే ఉండి పైపులు లీకై మురుగు నీరు అందులోకి చేరి డయేరియా లాంటి సీజనల్ వ్యాధులు అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర వదిలి



అంగన్వాడీ కేంద్రం పక్కన మట్టి పోసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని గ్రామస్థులు కోరుచున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలి

## - ఎంపిపి చిలుక రవీందర్

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారాన్ని అందించాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. అనంతరం తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థుల ప్రగతి నివేదికను పరిశీలించారు. 2002 విద్యా సంవత్సరంలో ఐఐటి లో ప్రవేశం పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోల రమేష్, వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్, ఉపాధ్యాయులు ముక్తిప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ మేనేజ్ కమిటి చైర్మెన్ రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పారమిత విద్యార్థినికి చోటు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో 75 స్వాతంత్ర్యా దినోత్సవ వేడుకలు, ఉపాధ్యాయ దినోత్సవ సంధర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న హైదరాబాద్‌లో వేడుకలు నిర్వహించారు. సజ్జప్ప కూచిపూడి డ్యాన్స్ అకాడమీ వారు రవీంద్రభారతిలో నిర్వహించిన సోలో కూచిపూడి నృత్య ప్రదర్శన పోటీలలో స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన నాలుగవ తరగతి విధ్యార్థిని జి.గెలీనా ప్రియ పాల్గొని అత్యద్భుతంగా ప్రదర్శించారు. నారాయణుని పాటతో ప్రేక్షకులకు తన నాట్యంతో మైమరిపింప జేసింది. చిన్న వయస్సులోనే తెలంగాణ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్ట్స్‌లో కూడా ప్రవేశార్హత సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ పి.ప్రశాంత్ తెలిపారు. ఈ సంధర్భంగా పారమిత పాఠశాల విధ్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు విధ్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలల డైరెక్టర్లు రశ్మిత, రాకేశ్ ప్రసాద్, ప్రసూన, అనుకర్‌రావు, వినోద్‌రావు, వియుయం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

# కొలిమికుంటలో పోషన్ మహా ప్రోగ్రాం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమి కుంట గ్రామంలో అంగన్ వాడి మొదటి సెంటర్ ప్రాథమిక పాఠశాల పిల్లల ఆద్వర్యంలో పోషన్ మహా ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా జిఎమ్‌డి మీటింగ్ ప్రతిజ్ఞ, పిల్లలతో ర్యాలీ పిల్లలతో హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండి మంచి అలవాట్లు నేర్పించాలని, అంతేకాక వారి ఆరోగ్యం బాగుండాలంటే పోషకాలు ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సత్తు మల్లీశ్వరి, సెక్రటరి ప్రవళిక, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, టీచర్ పద్మ, ఎఎన్ఎం సుమలత, ఆశ వర్కర్ సుజాత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంపిడిఒకు వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘం నాయకులు

చొప్పదండి ప్రబాతవార్త:

మండలపరిధిలోని మల్లన్నపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు



గ్రామంలో మంచినీటి పైపులైను లీకై నీరు కలుషితమవుతున్నాయని గ్రామంలో బోర్లు రిపేరులో ఉన్నాయని దోమల వృద్ధి ఎక్కువగా ఉండి గ్రామంలో దోమకాటు వలన అనేక విషజ్వరాలు వస్తున్నాయని చొప్పదండి మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. సమస్యలను పరిష్కారించాలని అంబేద్కర్ సంఘం అద్యక్షులు భక్త సంతోష్ కుమార్, సబ్యులు బండారి రవీందర్, గొల్లె సంపత్, జాడి రాజు, బండారి రాజేష్, దుర్గం చరణ్ తేజ్‌లు కోరారు.

# వైకుంఠధామ స్థలం మంజూరు చేయాలని తహసీల్దార్‌కు వినతి

రామడుగు, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వైకుంఠధామం స్థలం మంజూరు చేయాలని మంగళవారం రామడుగు గ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో జనాభా ఎక్కువ ఉన్నందున గతంలో నర్సింగరావు చెరువు దగ్గర వైకుంఠధామం తాము నిర్మించమని గ్రామంలో అన్ని మతాల వారికి సౌకర్యంగా ఉండే విధంగా మరో వైకుంఠధాం నిర్మించేందుకు కెనాల్ దగ్గర, ఎకరం భూమిని సరమ్మ చెరువు కింద 20 గుంటలు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ రాజ్‌కుమార్ సానుకూలంగా స్పందించి వారం రోజుల్లోపు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్ పేర్కొన్నారు.

# మంథనిలో అంగారక చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

మంథని - ప్రభాతవార్త



ప్రతినెలలో ఒకసారి వచ్చే సంకట హార చతుర్థి పర్వదినం మంగళవారం రావటంతో మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాల యం భక్తులతో కిటకిటలాడింది. అదేవిధంగా ఏడాదిలో ఒక సారి వచ్చే అంగారక చతుర్థికూడ ఇదేరోజు కావటంతో అనేక మంది భక్తులు తెల్లవారుజామునుండే గణపతి దేవాలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక తమ్మిచెరువుకట్ట వీధిలో ఉన్న శ్రీ మహాగణపతి దేవాలయానికి ఎంతో విశిష్టత సంచరించుకుంది. సంకటహార చతుర్థి పర్వదినం రోజున గణపతిదేవాలయంలో పూజలు చేసి 121మోదుకలను సమర్పించటం ఎంతో మంచిదని భక్తులు భావిసా_రు. అదేవిధంగా సంకటహార చతుర్థి సందర్భంగా మంథని పట్టణానికి చెందిన వారే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వారు కూడ ఇక్కడి వచ్చి పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంకటహార చతుర్థి దీక్ష పట్టిన వారు రాత్రి చంద్రున్ని చూసి భోజనం చేయటం సాంప్రదాయం. సంకటహార చతుర్థి సందర్భంగా స్వామివారిని అందంగా అలంకరించారు.

# పోలీసుల అదుపులో విఆర్ఏలు

## - విఆర్ఏలకు సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్

మంథని రూరల్ - ప్రభాతవార్త



విఆర్ఏల సమస్యల సాధనకోసం మంగళవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో మంథని పోలీసులు ముందు జాగ్రత్తగా వారిని ఇండ్లనుండి అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అయినను విఆర్ఏలు పోలీసుస్టేషన్లో సైతం దీక్షకు కూర్చున్నారు. కాగా విఆర్ఏలను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి వారి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే దిగి వచ్చి 53రోజులుగా చేస్తున్న వి ఆర్ఏల సమ్మెను పరిగణంలోకి తీసుకుని వారి సమస్యలన పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ సీమంతుల ఓదెలు తదితరులు ఉన్నారు.

# రక్తహీనత రాకుండా పిల్లలకు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఎంపీపీ స్రవంతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు రక్తహీనత రాకుండా ఆల్బం డోజల్ మాత్రలు వేయించాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి అన్నారు. మంగళవారం ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయంలో నూలు పురుగుల నివారణకు చేపట్టవలసిన చర్యలపై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల 3920 మంది పిల్లలు ఉన్నారని ఈ నెల 15న జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీతో పాటు పిల్లలకు ఆల్బెండూల్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ బాధ్యతగా పిల్లలకు ఈ మాత్రలు వేయించాలని సూచించారు. మూడు రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీ ఓ అనిల్‌రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వెనుకబడిన చేనేత కుటుంబాలను ఆదుకుంటాం

## -నిరుపేద కుటుంబానికి జిల్లా పద్మశాలి సంఘం చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

వెనుకబడిన చేనేత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పద్మశాలి సంఘం జిల్లా అద్యక్షులు మెతుకు సత్యం గౌరవ అద్యక్షులు వాసాల రమేష్ ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి కోశాధికారి అలుస భద్రయ్య అన్నారు. మండలంలోని పెద్దకుర్మపల్లి గ్రామంలో ఇటీవల కురుఇసన బారీ వర్షాలకు ఇల్లు కూలిన గాజుల రామమ్మ చేనేత కుటుంబం ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో వారి కుటుంబాన్ని జిల్లా పద్మశాలి సంఘం మంగళవారం పరిశీలించారు. రామవ్వ కుటుంబ స్థితిగతులను అడిగి తెల్సుకున్నారు. వారి కుటుంబానికి జిల్లా



పద్మశాలి సంఘం నుండి ఇరువైవేల నగదుతో పాటు బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మిక కుటుంబాలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడ్డాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అర్హులైన వారికి డబ్బుల్ బెడ్‌రూమ్, మంజూరు, ఫించన్లు మంజూరు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలిసి జిల్లా సంఘం నుండి వినతి పత్రం అందజేస్తామనిఅన్నారు. రామమ్మ కుటుంబా నికి డబుల్ బెడ్‌రూమ్ మంజూరుకు ఎమ్మెల్యేను కోరడం జరుగుతుందని అన్నారు. జిల్లా సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒడ్నాల రవీందర్, ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా ఉపాధ్యాక్షులు జక్కని ప్రభాకర్, స్వర్గం నర్సయ్య, సుడా డైరెక్టర్ వంగర రవీందర్, జిల్లా నాయకులు యెన్నం మునిందర్, మహేశుని మల్లేశం, మాజీ ఎంపిటిసి గాజంగి అనిత రాములు, మండల పద్మశాలి సంఘం అద్యక్షులు రమేష్, మల్లేశం, దండె క్రిష్ణ, ఎలిగేటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ నాయకుల అరెస్టు

రామడుగు, ప్రభాతవార్త:



గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను మంచి ఆహారాన్ని అందివ్వాలని , వీఆర్ఏ ఉద్యోగుల సమస్యలపై తాము పోరాటం చేస్తే అధికార టిఆర్ఎస్ ప్రభుత్వం బిఎస్పి నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని బిఎస్పి నాయకులు అన్నారు. మంగళవారం బిఎస్పీ నాయకులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గురుకుల, విఆర్ఏ, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తే పోలీసుల చేత అరెస్ట్ చేయించడం సమంజసం కాదన్నారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా తమ గళాన్ని విప్పుతున్న బిఎస్పి, స్వేరోస్ నాయకులను అక్రమంగా నిర్బంధించి వేదింపులకు గురిచేయడం కెసిఆర్ ప్రభుత్వానికి తగదని బిఎస్పీ మండల కన్వీనర్ కల్లెపల్లి తిరుపతి అన్నారు. స్వేరోస్ నాయకులు పర్లపెల్లి మనోజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తడగొండ శంకర్, రేణికుంట బాపురాజు అంజయ్య తదితరులున్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకటేష్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల టీచర్లు, ఆశాలకు నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు, అంగన్వాడీ పర్యవేక్షకురాలు అరుణ, వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న ప్రజలకు అండగా టీఆర్ఎస్

### -మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న పేదప్రజలకు అండగా నిలుస్తుంది టీఆర్ఎస్ పార్టీ అని మానకొండూర్ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలం లోని కొండపల్కల, చెంజర్ల, గంగిపల్లి గ్రామాల్లోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మానకొండూర్ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. జడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి, మాసం శాలినిసాగర్, రొడ్డ పృథ్వీరాజ్, కార్పొరేటర్ వాల రమణారావు, ఎంపీటీసీ గడ్డి రేణుకగణేష్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎండి.గౌస్‌పాషా, తోట రాజమౌళి, రైతుబంధు సమితి కన్వీనర్ కడారి ప్రభాకర్, అంజిత్‌రావు, ప్రదీప్‌రావు, అడప శ్రీనివాస్, బొంగొని రేణుక, సాదినేని సుధాకర్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, దూలం తిరుపతి, ఎండి.హకీం, సాదినేని లసుమయ్య, నరహరి, గణపతి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, నల్లగొండ తిరుపతిరెడి, సంపత్‌రెడి, మధు, శాతరాజు సంపత్, రాజు, సురేష్, పెద్ద చంద్రయ్య, రాయమల్లు, టీఆర్ఎస్ నాయకలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

తిమ్మాపూర్,ప్రభాతవార్త :



ఇటీవల జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పొలంపల్లి పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కె శ్రీనివాస జియ్యం గార్‌ను మంగళవారం పాఠశాలలో సత్కరించారు. హెచ్‌ఎం దొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడి సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మాడ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీష్, లచ్చయ్య, కరుణాకర్, యాదాదేవి, అబ్దుల్ వలీ, సీఆర్పీలు నాగరాజు, పిట్ల తిరుపతి, రవికుమార్, కనకం భారతి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘనంగా నివాళులు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ బిజెపిశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున సెప్టెంబర్ 16 వరకు వివిధ కార్యక్రమాలతో పాటు జాతీయ నాయకులకు తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 13న సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ విమోచనం కోసం నిజాం ప్రభుత్వంపై సైనిక చర్య మొదలుపెటి ్టన రోజు సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించినట్లు తెలిపారు. రజాకర్లతో పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి సైతం పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోల కృష్ణస్వామి, కనికరపు రాజయ్య, అన్నారం శ్రీనివాస్, మహకాళి శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, సుమంత్‌రెడ్డి, రవి కిషోర్, పిన్నింటి హన్మాండ్లు, మనోజ్, బిళ్ల కృష్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన చింతల ప్రశాంత్(23)అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో మంగళవారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వెల్ది గ్రామానికి చెందిన చింతల ప్రశాంత్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనిలో ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుంటున్నాడు. జ్వరం రావడంతో హైదరాబాద్ నుండి స్వగ్రామమైన వెల్దికి ఇటీవల వచ్చాడు. జ్వరం తీవ్రం కావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ జ్వరంతో పరిస్థితి విషమించిందని వెంటనే హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నాలుగు రోజులపాటు చికిత్స పొందుతూ ప్రశాంత్ డెంగ్యూ జ్వరంతో మృతి చెందినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన చింతల సాంబయ్యకు ప్రశాంత్ ఒక్కడే కుమారుడు, ప్రశాంత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు పెంచి అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు బత్తిని సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆద్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలు, సంస్థలు, కార్పోరేషన్లలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచులతో సహా వివిధ శాఖల వారికి రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచిందని, కానీ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. దశలవారీగా పోరాటాలు చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ నెలకు 15 వేల 600 వేతనం ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, బట్టలు, గ్లౌస్‌లు, నూనెలు గ్రామ పంచాయతీల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో 500 జనాభాకు ఒక్కరి చొప్పున 2022 జనాభ ప్రకారం సిబ్బందిని నియమించాలని, అందరికీ సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఇన్సూరెన్స్‌ను చేపించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరుగురాళ్ల లచ్చయ్య, కున్నామల్ల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తూడూరి శ్రీనివాస్, కోశాధికారి గౌసోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజా, సురేష్, రాజ్‌కుమార్, తిరుపతి, రాజయ్య, రాజబాబు తదితరులున్నారు.

## ఆరోగ్యాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

### : సర్పంచ్ కుమార్

రామగిరి-ప్రభాతవార్త



ఆదివారం పేట్ గ్రామం లోని ప్రజలు ఆరోగ్యాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని సర్పంచ్ మైదం కుమార్ మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని ఆదివారం పేట్ గ్రామా పంచాయితీ కార్యలయం ఆవరణలో సర్పంచ్ కుమార్ పర్యవేక్షణలో బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యా సీజనల్ వ్యాధులు ప్రబిలిన వారికి వైద్య పరీక్షలను నిర్వహించిన మందులను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో స్వచ్ఛత పాటించాలని, నీటి నిల్వలు, చెత్త చెదాలరం లేకుండా జగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్యామ్, నీలిమ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## సంస్కృతిని కాపాడేందుకే యువతకు పోటీలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



గ్రామంలో వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని, అలా నిర్వహించి ఆదర్శంగా నిలిచిన గణేష్‌మండప నిర్వహకులకు బహుమతులు అందజేస్తామని తెలుపుతూ మండలంలోని ఎర్దండి గ్రామంలో టిఆర్ఎస్ యువనాయకుడు సంజయ ్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం వినాయక నవరాత్రుల నిర్వహణ పోటీలు నిర్వహించారు. కాగా పోటీలలో ప్రథమ బహుమతిగా గత 5స ం.లుగా మట్టిగణపతి పెడుతూ ఆదర్శంగా నిలిచిన డైనమిక్ యూత్‌కి, ద్వితీయ బహుమతిని మంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఐకమత్యానికి సూచికగా నిలిచిన యంగ్‌స్టార్ యూత్‌కి, తృతీయ బహుమతిని ప్రతిరోజు భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రులు క్రమశిక్షణతో మెదిలిని గంగపుత్ర యూత్‌కి అలాగే భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించిన విశ్వబ్రహ్మణ సంఘంకు ప్రోత్సాహక బహుమతిలకు ఎంపిక చేసి గ్రామంలోని ప్రముఖులు, గ్రామాభివృద్ధి కమిటి, గ్రామ ప్రజాప్రతినిధులు, విడిసి ప్రతినిధుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బట్టు శేఖర్, గ్రామ కార్యదర్శి మనోజ్, నాయకులు, కల్లెడ గంగాధర్, దాసరి రాజన్న, అనిల్, సురేష్, రాజు, సంతోష్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## కర్తవ్యంతో పనిచేస్తూ నా పదవికి పూర్తి న్యాయం చేస్తా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కర్తవ్యంతో పనిచేస్తూ తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని న్యాయం చేయడమే నాధర్మం అని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్, మెట్‌పల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటి ప్రధాన కార్యదర్శి గుంటుక సదాశివ్‌ను సాధన కమిటి సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాధన కమిటి అధ్యక్షుడు తోకల సత్యనారాయణ మాట్లాడుతూ మెట్‌పల్లిని డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సాగిన డివిజన్ సాధన కమిటి ఉద్యమంలో గుంటుక సదాశివ్ కీలకంగా వ్యవహరించారాని అన్ని కులసంఘాలకు అన్ని మహిళ సంఘాలను యువజన సంఘాలను సమకూర్చడంలో అయన చేసిన కృషి ప్రశంసనీయమైనదన్నారు. అలాంటి సమర్థుడైన నాయకుడికి పార్టీ సముచిత స్థానం కల్పించడం హర్షణీయమని మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం గుంటుక సదాశివ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిందని అట్టి బాధ్యతకు న్యాయం చేయడమే ధర్మంగా భావించి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటి సభ్యులు నాంపల్లి గట్టయ్య, మార్గం లింగారెడ్డి, తొగిటి అంజయ్య, డా.రాజరత్నాకర్, పుల్ల రాజగౌడ్, చిన్నయ్య, గోపి, పుట్ట ప్రేమ్, మార్గం లింగారెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల యూనిట్లకు మందులను లబ్దిదారులకు పంపిణీ

### చేసిన పశువైద్యాదికారిణి మనీషా పటేల్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం వేంపేట గ్రామంలో మంగళవారం రోజున గొర్రెల పెంపకం అభివృద్ధి పథకంలో భాగంగా మంజూరైనా 13 గొర్రెల యూనిట్లకు మందులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందని మండల వైద్యాదికారి డా.మనీషా పటేల్ తెలిపారు.ఈ సందర్భంగా మనీషా పటేల్ మాట్లాడుతూ గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 284 గొర్రెలు,39 మేకలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామ ఉపసర్పంచ్,పశువైద్య సిబ్బంది మురళి, రమాదేవి, చిరంజన్, సంబందిత లబ్దిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్‌కు ధీటుగా సర్కారు బడుల్లో వసతులు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



కార్పోరేట్‌కు ధీటుగా సర్కారు బడుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఎంపీటీసీ అరుణ్‌కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. తల్లితండ్రులు సర్కారు బడులకు తమ పిల్లలను పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల నరేష్, ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, రవి, ఎస్వో నీలిమ, ఉపాధ్యాయుడు గజన్‌లాల్, సతీష్, రాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



మండల ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి పాటి దినకర్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం బస్సు సర్వీసును ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతి నిధులు కంచర్ల, మద్దిమల్ల, అడవిపదిర గ్రామాలకు సర్వీసును నడపాలన్న వినతితో డీపో మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బోయిని రవి, నాయకులు శ్రీనివాస్, భాస్కర్, శ్రీరాంనాయక్, రమేష్, సత్తయ్య, కర్ణాకర్, భగవంతం తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ సతీమణిని పరామర్శించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్ సతీమణి గీకురు కావ్య గత కొద్ది రోజుల నుండి ఆరోగ్యం బాగోలేక అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని బసవతారకం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున హాస్పిటల్‌కు వెళ్ళి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఆరోగ్యం కుదుట పడుతుందని ఆశిస్తూ ఇరువురిని ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మెన్ జంగ వెంకటరమణారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మండల టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

గంగాధర,ప్రభాతవార్త.



పోషకాహారం తీసుకోవడంతో పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని గర్శకుర్తి ఎంపిటిసి సభ్యురాలు తడిగొప్పుల రజిత అన్నారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పిల్లల ఎదుగుదల ప్రాముఖ్యతపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. బాలింతలు గర్భినీలు తగు జాగ్రత్తలు పాటిస్తూ పోషకాహారంతో కూడిన నియమాలు పాటించాలని అన్నారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువు పెరుగాలంటే తప్పని సరిగా పోషకాహారంతో కూడిన ఆహార అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలువాల నాగలక్ష్మి,ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి,గ్రామ సెక్రటరీ కవిత అంగన్‌వాడి టీచర్ పద్మ,ఆశాలు ఉదశ్రీ మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఈ నెల 2,3,4 తేదీలలో కరీంనగర్‌లో జాతీయ స్థాయి ఆటల్ బిహారీ వాజ్‌పేయి కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో హుజూరాబాద్ పట్టణానికి చెందిన కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించినట్లు కరాటే మాస్టర్ ఎస్‌కె జలీల్ తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 900 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో హుజూరాబాద్‌కు చెందిన ఆరుగురు విద్యా విద్యార్థులు నాలుగు బంగారు, రెండు సిల్వర్ పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. అండర్ -12 విభాగంలో ఎండి అయాన్, అండర్ -9 విభాగంలో దేవారాజ్, సంతోష్, అండర్ - 8 విభాగంలో అశ్విత్ గోల్డ్ మెడల్‌లు సాధించగా అండర్ - 10 విభాగంలో ఎస్ సదుల్లా బాబా, క్రిష్‌లు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పట్టణ సిఐ శ్రీనివాస్, పోపా జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ తదితరులు అభినందించారు.

## చాకలి ఐలమ్మకు, సర్దార్ వల్లబాయ్ పటేల్‌లకు బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం సైనిక చర్య ద్వారా తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర నాయకులు సాంబారి ప్రభాకర్, బిజెపి, బిజెవైఎం నాయకులు ఇల్లెందలు శ్రీనివాస్, దొనికెల నవీన్, మిట్టపల్లి సాయికుమార్, అల్లె మనోజ్, బత్తిని శంకర్‌గౌడ్, యాదగిరి బాబు, బొడ్ల నాగేష్, మద్దెల లావణ్య, బండారి రవి, తోట ప్రసాద్, వెంకటేష్, ఆర్మూర్ రంజిత్, మండలాధ్యక్షుడు పీసు రాజేందర్, రఘు, గౌతమ్, శ్రీకాంత్, కృష్ణమాచారి, శ్రీనివాస్, అనిల్, దేవరాజంలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**-టిఆర్ఎస్ నాయకుడు**

**కల్వకుంట్ల సంజయ్**



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు చేస్తున్న అభివృద్ధి పనులతో దేశానికి రోల్‌మోడల్‌గా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలిచారాని టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని మేడిపల్లి, సత్తక్కపల్లి, రాజేశ్వర్‌రావుపేట, చెర్లకొండాపూర్, బండలింగాపూర్, వెల్లుల్ల, జగ్గాసాగర్, రామలచ్చక్కపేట, విట్టంపేట, ఆత్మనగర్ గ్రామాలలోని లబ్ధిదారుల లింటికి వెళ్ళి ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి అందజేశారు. గ్రామా లలోని వీధులలో నడుచుకుంటూ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కుంటూ వృద్ధుల ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసు కుంటూ పలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధ పడుతున్న వారికి చికిత్స చేసు కోవ డానికి సిఎం సహాయనిధి, వయసు పైబడిన వృద్ధులు, విక లాంగులు, వితంతువులు, బీడి కార్మి కులు, పేదలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ పెన్షన్లను అందించి అండగా నిలుస్తు న్నారాని తెలిపారు. ఈయన వెంట సర్పంచ్‌లు పీసు తిరుపతిరెడ్డి, కట్టా శ్రీధర్, గజ్జల నరేష్, ఆకుల రాజరెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజరెడ్డి, నాయకులు ఆరెల్ల రాజగౌడ్, మ్యాకల సుదర్శన్, మద్దుం రాజేష్, యాళ్ల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాత వార్త:

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోషణ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని మల్యాల సిడిపిఒ నర్సింగ్ రాణి కోరారు. మంగళవారం మల్యాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి పోషణ మాసం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలలో అవగాహణతో పాటు మందులను అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూడా కోరారు. ఈ సందర్భంగా పోషణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, ఎస్ఐ, ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరద కాలువ సమస్యను పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో వరద కాలువతో ఇబ్బందుల పడుతున్న వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించాలని బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు చాకలి రమేష్ డిమాండ్ చేశారు.మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ భారి వర్షాలతో ముంపునకు గురైన వెంకంపేట,సర్దార్‌నగర్,శాంతినగర్,చంద్రపేట,కరింనగర్ ప్రధాన రహదారి,పెద్దూరు ప్రాంతను బిఎస్పి బృందం పరిశీలించాడం జరుగిందన్నారు.పట్టణంలోని లోతట్టు ప్రాంతలు చెరువుల తలపించేలా విధంగా ఉందని అన్నారు.సమస్యలకు శాశ్వత పరిష్కరం చేయాలని అన్నారు. నీటి పారుదల,పట్టణ ప్రణాళిక ఇంజనీర్లు నిర్లక్ష్యం వల్లే వరదలతో సిరిసిల్ల పట్టణం అతలకుతలం అవుతుందని అన్నారు.ఈ కార్యాక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అంకని బాను, మునీందర్, దేవరాజ్, కొమురయ్య, మహేందర్, లింగంపెల్లి మధుకర్,రాజబాబు, అన్నల్‌దాస్ భాను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన కల్గిఉండాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



బాలల హక్కులపై అవగాహన కల్గియిండాలని చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ త్రివేణి అన్నారు. మంగళవారం పట్టణంలోని కేవి స్కూల్‌లో చైల్డ్ హైల్ప్ లైన్ 1098 పోస్టర్‌లను అవిష్క రించారు.ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ పిల్లలకు సెప్ టచ్ అన్ సేప్ టచ్,అన్‌లైన్‌లో పిల్లల లైంగిక దాడులుపై అవగాహన కల్పించడం జరిగిందనానరు.పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే వేంటనే 1098 తెలియాజేయాలని తెలిపారు.బాల్యల వివాహాలను ప్రోత్సహించ వద్దని అన్నారు.బాల్య వివాహాలు నిషేదం చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాల జెలు శిక్ష,లక్ష రుపాయిలు జరిమాన విధించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హైల్ప్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన మాజీ ఎంపిటిసి ఉప్పుగళ్ల మల్లారెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ మాజీ ఎంపిటిసి ఉప్పుగళ్ళ మల్లారెడ్డి మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంకుకు తన వ్యక్తిగత అవసరాల కోసం రాగ ఇదే మండలానికి చెందిన చింతల పల్లె గ్రామస్థులు దొంతుల కొమరమ్మ, ఆమె కుమారుడు శ్రీనివాస్ కేడిసిసి బ్యాంక్‌లో 50వేల రూపాయల నగదును డ్రా చేసుకుని తనదే ద్విచక్ర వాహనం అనుకుని 50వేల రూపాయలను మల్లారెడ్డి ద్విచక్ర వాహనంలో పెట్టగా, మల్లారెడ్డి స్వగ్రామం కొత్తగట్టు గ్రామానికి వెళ్ళి చూసుకోగా తన ద్విచక్ర వాహనంలో 500 రూపాయల నోట్ల కట్ట కనబడనంతో మానవత్వం చాటుకుని కవర్లో ఉన్న పాస్‌బుక్ ఆధారంగా బాధితులకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి కేడిసిసి బ్యాంకు వద్దకు వచ్చి బ్యాంక్ మేనేజర్ ను సంప్రదించి, బాధితులకు మేనేజర్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల నగదును మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మల్లారెడ్డి సేవా భావానికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంక్ మేనేజర్‌తో పాటు బ్యాంక్ ఖాతాదారులు మల్లారెడ్డిని అభినందించారు.

## సంక్షేమంలో నెంబర్ వన్ తెలంగాణ

**- ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు పత్రాల అందజేత**

ముత్తారం, ప్రభాతవార్త.



సంక్షేమంలో నెంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. మండలంలోని దరియాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్ పత్రాలను సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్ హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి లక్ష్మి తిరుపతి, వార్డు సభ్యులు రాపల్లి సంతోష్, దొడ్ల శ్రీలత, కమలాకర్, దొడ్ల శ్రీనివాస్, చందా స్వప్న మహేందర్, అనుముల పద్మ, మొగిలి, కేషనపల్లి ఉప సర్పంచ్ తాత బాలయ్య, గ్రామ కార్యదర్శి సరిత, గ్రామ శాఖ అధ్యక్షులు కొంకట మల్లయ్య తదితరులున్నారు.

## విద్యార్థులకు యూనిఫారంల పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం స్కూల్ యూనిఫారంలను అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను ఆయన అనంతరం పరిశీలించారు. అలాగే కమాన్‌పూర్ మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాతోపాటు గ్రామంలో పరిశీలించారు. ఆయన వెంట ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి, సర్పంచ్‌లు నీలం సరిత శ్రీనివాస్, కటకం రవీందర్, ఎంపిడిఓ విజయ్ కుమార్, ఎంపీవో ఆరీఫ్ హుస్సేన్‌తోపాటు తదితరులున్నారు.

## రాష్ట్ర విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించాలి

**జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించాలని డిసీసీ అధ్యక్షులు, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పెర్కొన్నారు. పెగడపల్లిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 17 రాష్ట్ర విమోచన దినాన్ని కాంగ్రెస్ మండల కార్యకర్తలు అందరు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైతే విమోచనదినాన్ని రెండు రోజులు పండగ వాతావరణంగా చేసుకోవాలని వారు చేస్తున్న విధానం ఏదైతే ఉన్నదో కాంగ్రెస్ ప్రభుత్వం1948 తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో నాటి ప్రధానమంత్రి జవహరాల్ నెహ్రు, హోంశాఖ మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి కృషి చేయడం వలన తెలంగాణ రాష్ట్రం వీలినం చేయబడింది అన్నారు. కృషి చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలని పన్నుతున్న కుయుక్తులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శులు చాట్ల విజయభాస్కర్, సురకంటి సత్యనారయణ రెడ్డి, నాయకులు ఒరుగల శ్రీనివాస్, తోట మల్లేశం, ఆరికట్ల సంజీవ్, మద్దెల సుధీర్, పటేల్ సత్యనారయణ రెడ్డి, కట్ల శ్రీనివాస్, మూల రామ్‌రెడ్డి, చాట్ల ప్రశాంత్, ఆరికట్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎనిర్వాన్‌మెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంకు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు చపట్టిన బిక్షపతి, అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్.వీరేష్ సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణను ఆయన ఛాంబర్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కలను



అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన వారికి ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. సింగరేణి ఆర్జీ 1కు సంబంధించిన పలు పర్యావరణంకు సంబంధించి విషయాలపై చర్చించారు. గతంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవిదాస్‌తో ఉన్న బంధం గురించి చర్చించారు. సింగరేణి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు. వీరి వెంట ఆర్జీ 1 ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, డిజిఎం క్వాలిటీ అమరేదర్ రెడ్డి ఉన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్.క్రిష్ణయ్య

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య అని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కమాన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్ గౌడ్ కేక్ కట్ చేసి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. నాలుగు దశాబ్దాలుగా బిసిల సంక్షేమం కోసం ఉద్యమాలు చేస్తూ వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొజ్జ సాగర్, ప్రధాన కార్యదర్శి నీల రాజయ్య, క్రిష్ణమూర్తి, అనిల్ గౌడ్, కాస రవి, కిషన్, పడాల శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

# ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యంతో ఉండొద్దు

**- పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**- సమస్యలు లేకుండా చదువు కొనసాగేలా చూడాలి**
**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**ప్రభాత వార్త ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మడలంలోని సంక్షేమ గురుకులా కస్తూర్బా గాంధీ భాలిక విద్యాలయాలు జిల్లా కలేక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు అందయా అంటూ ఉపాధ్యాయుని లను ప్రశ్నించారు వచ్చాయని తెలుపడంతో స్కూల్‌లో జ్వరాలు ఏమైనా వచ్చాయ మరుగుదోడ్ల కు నీటి సరపరా ఉందా పరిశుభ్రంగా ఉన్నాయా ఆర్వో పని చేస్తుందా అని వివరాలు అడిగారు. మౌలిక సదుపాయాలు వంట గది పరిశీలించారు ఆహార పట్టిక ప్రకారం మంగళవారం విద్యర్థులకు కోడి గుడ్డు పెట్టాలి పెడుతున్నది లేనిది స్వయంగా పరిశీలించారు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు తరుగతి గదులకు వెళ్లి భోధన తీరు విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు కలెక్టర్ విద్యార్థులతో సంభాషణ కోనసాగిస్తూ భాగా చదవండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు క్రిడలకు ప్రాధ్యాన్యం ఇవ్వాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. వర్షాకాలం సీజనల్ వ్యాదుల ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శుద్ద త్రాగునీటి నీ అందిచాలని వర్షం పడినప్పుడు నీటిని కాచి చల్లార్చి విద్యార్థులకు అదించాలని అన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండలం మానాల క్లస్టర్ పరిధిలోని రైతుల పత్తి క్షేత్రాన్ని కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలస శాస్త్రవేత్తలు, రుద్రంగి వ్యవసాయశాఖ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం పత్తి శాఖీయ దశ నుండి పూత దశలో ఉంది. గత రెండు రోజులుగా కురిసిన అధిక వర్షాల వల్ల పత్తి పంటలో పార విల్ట్ (వడలు తెగులు) గమనించడం జరిగింది. దీని నివారణకు పై పాటుగా లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా లేదా 10 గ్రాముల 19:19:19 లేదా 13:0:45 లాంటి స్థూల పోషకాలను మరియు 5 గ్రాముల సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని వారం పదిరోజుల వ్యవధిలో కనీసం రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. అలాగే కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గులాబీరంగు పురుగు ఉధృతిని గమనించడానికి ఏకరానికి 4 లింగాకర్షక బుట్టలను ప్రతి ఒక్క రైతు సామూహికంగా అమర్చుకోవాలని, అదేవిధంగా గుడ్డి పువ్వులను ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలన్నారు. ముందస్తు నివారణకు వేపనూనె (1500 పి.పి.యం) 5 మి.లీ.(లేదా) ప్రొఫెనోపాస్ 2 మి.లీ. (లేదా థయోడికార్బ్ 1.50 గ్రాములు(లేదా) క్లోరిపైరి పాస్ 2.5 మి.లీ. క్వినాల్ పాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మందులను ఉదయం పూట గానీ సాయంత్రం పూట గాని పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, పొలాస శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.ఓం ప్రకాష , డా.ఎన్.బలరాం, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్ట మధుకర్, డాక్ట సాద్వి మరియు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు విజయ్, జ్యోతి, రైతులు తూమ్ గంగాధర్, జెరుపుల రవి, గుగులోతు రవి, బానోతు దూప రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు తప్పక రిజిస్ట్రేషన్ పొందాలి

మొదటి పేజీ తరువాయి

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో స్థాపించిన, స్థాపించనున్న ప్రైవేట్ ఆసుపత్రులు, భవనాలు ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పక రిజిస్ట్రేషన్ పొందాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, డాక్టర్లతో స్థాపించిన, స్థాపించుకు ఏర్పాట్లు చేస్తున్న భవనాల అనుమతులపై జిల్లా రిజిస్ట్రేషన్ కమిటీ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ నిర్వహించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి భవనాలు ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు రిజిస్టర్ అయి ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రి భవనంలో పార్కింగ్, సిసి కెమెరాలు ఉండాలని, అగ్నిమాపక శాక వారి ఎన్‌వోసి సర్టిఫికెట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జారీ చేసిన దృవీకరణ పొంది ఉండేలా చూడాలన్నారు. మున్సిపల్ శాఖ వారి భవన అనుమతులు పొందాలన్నారు. ఆసుపత్రులన్నీ వారం రోజులలోగా నిబంధనల మేరకు తప్పక రిజిష్టర్ అయి ఉండేలా అధికారులు చూడాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, డిఎంహెచ్‌వో జువేరియా, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మణ్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, ప్రోగ్రాం అధికారులున్నారు.



# పట్టణంలో పెండింగ్ పన్నులు త్వరగా వసూలు చేయాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ విభాగంతో మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ ప్రత్యేక సమీక్ష మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అధికారులు రెవెన్యూ సమస్యలను ప్రజలకు ఇబ్బంది కలుగకుండా త్వరగా పూర్తి చెయ్యాలని, అలాగే కచ్చితంగా ఇంటి పన్నులు నీటి పన్నులు షాపింగ్ కాంప్లెక్స్ కిరాయి లైసెన్స్ ఫీజులు ఎప్పటికప్పుడు వసూలు చెయ్యాలని కలెక్షన్ చేస్తేనే పట్టణం అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు. 90 శాతం రిబెట్ అవకాశం అక్టోబర్ 31 వరకు ఉన్నది కావున అందరూ ఉపయోగించుకోగలరని, మొత్తం మున్సిపల్ నందు 24840 ఇండ్లు ఉన్నాయని, మొత్తం డిమాండ్ 973.01 లక్షలు కాగా వసూలు చేసినవి 290.32 లక్షలు బ్యాలెన్స్ 682.69 లక్షలు అని తెలిపారు. ఇంటి పన్నులని 100 శాతం పూర్తి చెయ్యాలని, నీటి పన్నులు చాలా వరకు బకాయి ఉన్నవని కావున డబుల్ కనెక్షన్ ఉన్న వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. షాపింగ్ మాల్ కాంప్లెక్స్ టాక్స్ ప్రతి నెల కచ్చితంగా వసూలు చేయాలని, ప్రతి షాప్ వారు లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. కలెక్షన్ టీం కో ఆర్డినేషన్ తో పని చెయ్యాలని తెలిపారు. ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్దికి సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మారుతి, ఆర్ఐ రాజేశం, బిల్ కలెక్టర్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నో తా(జా)జ్

**- కుళ్ళిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న హోటల్‌పై కొరడా**
**- తాజ్ నిర్వాహకులకు రూ. 25 వేల జరిమానా**



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** కమ్మని సువాసనలు వెదజల్లుతూ... నోరూరించే విధంగా కనిపించే తిను బండారాలు కన్పిస్తే ఎవరికైనా నోరూరడం ఖాయం. అందమైన భవనాలు, కూలింగ్ అద్దాలు, హంగులు అర్బాటాలతో చేసే రెస్టారెంట్లలో బిర్యాని అంటే లొట్టలేసుకుంటూ తినేస్తాం... కానీ, అవి తాజానా, కాదా అనే విషయాన్ని పట్టించుకోం. రెస్టారెంట్లలో మంచి రుచి వచ్చే విధంగా మసాలాలు తదితర సామాగ్రిని ఉపయోగించి మంచి సువాసన వచ్చే విధంగా తయారు చేయడంతో ఏమి ఆలోచించకుండా తినేస్తాం. నిత్యం హుజూరాబాద్ పట్టణానికి వందలాది మంది వివిధ పనులు నిమిత్తం వస్తూ పనులు ముగియగానే ఏదో హోటల్‌కు వెళ్ళి ఏం చక్క భోజనం ఇంటికి వెళ్తుంటారు. కానీ, అక్కడే మనం పప్పులో కాలేసినట్లు. హుజూరాబాద్ పట్టణంలోని పలు రెస్టారెంట్లు, హోటళ్ళలో పాడైన ఆహారాన్ని విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు చేసిన మెరుపు దాడిలో కుళ్ళిన ఆహార పదార్థాలు దర్శనమిచ్చాయి. పట్టణంలోని తాజ్ హోటల్‌లో మంగళవారం మున్సిపల్ అధికారులు పరిశీలించగా రెండు, మూడు రోజుల క్రితం చికెన్, మటన్, వారం రోజుల క్రితం ప్రాన్స్‌ను డిఫ్రిజ్‌లో ఉండడం చూసి ఖంగుతిన్నారు. కోడి గుడ్లలపై తెల్ల పురుగులు పడి దుర్వాసన వెదజల్లుతూ దర్శనమిచ్చాయి. కుళ్ళిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న తాజ్ హోటల్ నిర్వాహకులకు రూ.25 వేల జరిమానా విధిచారు.

## యోగాలో జాతీయస్థాయికి అర్విన్‌ట్రీ విధ్యార్థి ఎంపిక




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ యోగా పోటీలలో అర్విన్ ట్రీ పాఠశాలలో నాలుగవం తరగతి చదువుతున్న ఆర్.విజ్ఞాన్ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాలల చైర్మన్ బి.రమణారావు తెలిపారు. ఈ సంధర్బంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన తెలంగాణ యోగా అసోసియేషన్ ఆద్వర్యంలో జరిగిన పోటీలలో జూనియర్ విభాగంలో అత్యున్నత ప్రతిభను కనబరిచి సిల్వర్ మెడల్‌ను, పంజాబ్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జాతీయస్థాయిలో రాణించి పతకాన్ని సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు విజ్ఞాన్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

## 15న గురుకుల కళా శాలల్లో స్పాట్ అడ్మిషన్స్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి 15న స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవిద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో ఈ నెల 15న రామగుండం కళాశాలలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు హాజరు కావాలని సూచించారు.

## ప్రత్యేక విద్యతో ప్రతిభ చాటిన డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారత పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన ప్రభుత్వ సంస్థ భారత దేశ పునరావాస మండలి, ఠాకూర్ హరి ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్, రిహాబిలిటేషన్ ఫర్ ది మెంటల్లీ హ్యాండీ క్యాప్డ్, డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక విద్య (మేధో వైకల్యం)ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. ఈ ఫలితాలలో జిల్లాకు చెందిన ఎడ్యుకేటర్ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ డా.అట్ల శ్రీనివాస్‌రెడ్డి డిస్టింక్షన్‌తో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి తన సత్తాను చాటాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మానసిక వైకల్యం ముందుగానే గుర్తిస్తే ఉన్నత పౌరలుగా తీర్చేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మానసిక ఆరోగ్య నిపుణులు రాజీవ్ నంది, శివకుమార్, అయిలయ్య, కుమార్, గోగుల కరంవీర, అరిగెల శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్, శ్రీకాంత్‌రావు, అబ్దుల్ ముజీపు, సదాశివ, ఆంజనేయులు, బొక్కెన సునీత, రామలక్ష్మి తదితరులు శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు.

# నేడు వెలిచాలలో మంత్రుల పర్యటన





**రామడుగు, ప్రభాతవార్త:** మండలంలోని వెలిచాల గ్రామంలో ఒక కోటి ఆరు లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బిసి సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్‌లు బుధవారం వెలిచాలకు రానున్నారు. ఈ సందర్భంగా జరగబోయే అభివృద్ధి పనుల కార్యక్రమంలో మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు, వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

# సర్వమతాల వైకుంఠ ధామాలను సుందరీకరిస్తున్నాం

## - 8 కోట్ల నిధులతో స్మశానవాటికల అభివృద్ధి
## - మేయర్ యాదగిరి సునీల్‌రావు

**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:** సర్వమతాలకు చెందిన ప్రజల అంతిమ సంస్కారాలు గౌరవప్రదంగా జరగాలనే సంకల్పంతో నగరంలోని వైకుంఠ ధామాలను సకల సౌకర్యాలతో సుందరంగా అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా మంగళవారం 42వ డివిజన్‌లో కమిషనర్ సేవా ఇస్లావత్‌తో కలిసి మేయర్ యాదగిరి సునీల్‌రావు పర్యటించారు. మంచిర్యాల చౌరస్తా సమీపంలో స్థానిక కార్పోరేటర్ మేచినేని వనజ అశోక్‌రావు, క్రైస్తవ మతపెద్దలతో కలిసి క్రిస్టియన్ గ్రేవీయార్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. నగరపాలకవసంస్థకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి నెల విడుదల చేసే పట్టణ ప్రగతికి చెందిన 10 లక్షల నిధులతో స్మశాన వాటికలో చక్కటి లైటింగ్ సిస్టమ్, నడిచేందుకు పాత్‌వే సౌకర్యం , ఇతర అభివృద్ధి పనులను






ప్రారంభించారు. సీఎం ఆలోచనలకనుగుణంగా నగరపాలక సంస్థలో కులమతాలకతీతంగా స్మశాన వాటికలను పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 42వ డివిజన్‌లోని పురాతనమైన క్రిస్టియన్ గ్రేవీయార్డును 10 లక్షలతో కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 8 కోట్ల రూపాయల నిధులతో నగరంలో ఉన్న అన్ని స్మశానవాటికల్లో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి ప్రశాంత వాతావరణం ఉండేలా సుందరీకరణ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మానేరు గ్రేవీయార్డును 3 కోట్ల రూపాయలు అభివృద్ధి చేసి ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించామన్నారు. అల్కాపురి స్మశానవాటిక అభివృద్ధికి 2 కోట్లు, ముస్లిగ్రేవీయార్డుకు 50 లక్షలు, రేకుర్తి క్రిస్టియన్ గ్రేవీయార్డుకు 50 లక్షలు ఇలా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని గ్రేవీ యార్డులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మరో వైపు సిక్కులకు సంబంధించి గ్రేవీయార్డులో సకల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# అసెంబ్లీలో అదరగొట్టిన శ్రీధర్‌బాబు స్పీచ్..!

## - రాష్ట్రంలోని పలు అంశాలపైన కీలక ఉపన్యాసం

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు కీలక అంశాలపైన శాసనసభలో మూడవ రోజు మంగళవారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సుదీర్ఘంగా మాట్లాడి ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలను తీసుకవచ్చారు. రాష్ట్రప్రభుత్వం వివిధ అంశాలపైన బిల్లులను ప్రవేశపెట్టిన సమయంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన శ్రీధర్‌బాబు సుదీర్ఘంగా మాట్లాడి తమ వాయిస్‌ను ప్రభుత్వానికి వినిపించారు. దీనిలో భాగంగా పేద ప్రజలు నిత్యం వాడే ఉప్పుపప్పు, కారం చివరికి పెరుగుపై వేసే జిఎస్‌టిని వ్యతిరేకించాలని అదేవిదంగా బియ్యం, ఎల్ఇడి లైట్స్‌పైన పన్ను ఆసుపత్రుల్లో రూ.5000వేలు దాటితే 18శాతం పన్నును ప్రభుత్వం జిఎస్టీ కౌన్సిల్స్‌లో నిలదీయాలని ఆయన కోరారు. విద్యార్థులు వాడే బుక్‌పెన్సిల్ స్‌పైన 18శాతం, రైతులు వాడే పంపుసెట్లపైన 12నుండి 18శాతం జిఎస్‌టి కేంద్రం విధించటాన్ని రాష్ట్రప్రభుత్వం వ్యతిరేకించాలని లేదా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిదంగా సెక్షన్ 16లో తప్పిదాన్ని సవరించాలన్నారు. త్రిషాల్ లిమిట్‌నుండి రూ.20నుండి రూ. 40లక్షలకు పెంచాలన్నారు. పేదప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువులపై జిఎస్‌టిని కౌన్సిల్‌లో వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మాణం చేయాలన్నారు. జిఎస్టీవిషయంలో ఆనాడు కేంద్రానికి రాష్ట్రం మద్దతు పలికిందని దాని పర్యవసానమే నేడు పేదలపైన జిఎస్‌టి బారం పడుతుందన్నారు. అదేవిధంగా మరో అంశంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులపోస్టులు చాలావరకు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని నియమించటనానికి ప్రభుత్వం కార్యచరణ చేపట్టాలన్నారు. ఖాళీలను భర్తీచేస్తున్నామని ప్రభుత్వం చెపుతున్నను అవి కార్యరూపం దాల్చటం లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వైద్యశాఖలో అనేక మంది ప్రమోషన్స్‌కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్యపరికరాలను సమకూర్చాలని అదేవిధంగా మంథని నియోజకవర్గంలో మంథని, మహాదేవపూర్ ప్రధాన ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంథనికి వైద్యశాఖ మంత్రి వచ్చిన సందర్భంలో వివరించటం జరిగిందన్నారు. కాని నేటికి అక్కడ వైద్యుల పోస్టులను భర్తీ చేయలేదన్నారు. మారుమూల ప్రాంతాల్లో వైద్యుల సౌకర్యంలేక పోవటంతో అక్కడ ఉన్న ప్రజలు వైద్యం పరంగా ఇబ్బందులు పడుతున్నారని దీనిపైన ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు. అదేవిధంగా మరో అంశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్శిటీలను వ్యతిరేకిస్తున్నామని రికమండేషన్ ఎక్స్పెక్ట్ కమిటీల నివేదికలను అసెంబ్లీలో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ యూనివర్శిటీల మాదిరిగానే ప్రైవేట్ యూనివర్శిటీలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రిజర్వేషన్ కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ యూనివర్శిటీలలో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని యూనివర్శిటీలలో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రొఫెసర్లు, అసిస్టెంటు ప్రొఫెసర్లను, నాన్‌టీచింగ్ టీచింగ స్టాఫ్‌ను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన అసెంబ్లీలో ప్రభుత్వాని కి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి జిల్లాకు యూనివర్శిటీని ఏర్పాటు చేశామని అన్నీ ప్రభుత్వ పరంగానే ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వీటిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగిని జివో ఎంఎస్ 2016 ప్రకారం ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఒక్క రోజులోనే పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రజల పక్షాన ఆయన తన వాణిని వినిపించారు.



# జాతీయస్థాయి యోగాకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆద్వర్యంలో తెలంగాణ యోగా అసోసియేషన్ 9వ రాష్ట్ర స్థాయి యోగా క్రీడా పోటీలు సిరిసిల్లలో నిర్వహించారు. 10 నుంచి 12 వయస్సు విభాగంలో గుండారం ఎంపిపిఎస్ పాఠశాలకు చెందిన తాళ్ల సాహిత్ , జె.కుశేంద్రలు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ యోగా క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా పెద్దపల్లి డిఈవో మాధురి ఇరువురు క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల సురేందర్, కె.కృష్ణ, కమాన్‌పూర్ ఎంఈవో సంపత్‌రావు, ఓదెల ఎంఈవో రాజయ్య, యోగా అసోసియేషన్ సెక్రటరీ ఎ.విజయ్‌కుమార్, టి.మల్లయ్య, నరేష్ తదితరులున్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులకు అరుదైన గౌరవం



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ - టెక్నో పాఠశాల విద్యార్థులకు ప్రతిష్టాత్మక గవర్నర్ పురస్కార అవార్డులు, అలాగే రాష్ట్రపతి రాజ్య పురస్కార్ టెస్టింగ్‌కు ఎంపికైనట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ - టెక్నోలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్మన్ వి. నరేందర్ రెడ్డి హాజరై ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే దేశం పట్ల నిర్వర్తించే బాధ్యతలను అమలుపర్చేటటువంటి విధులను తప్పనిసరిగా తెలియజేయాలని అన్నారు. విద్యార్థులలో దేశ భక్తి పట్ల అవగాహన పెంపొందించాలనే ఉద్ధేశ్యంతో సమాజంలో వ్యవహరిస్తున్న తీరును సమగ్రంగా తెలియజేయాలనే సంకల్పంతో పాఠశాలలో అనుభవర్ధులైన శిక్షకులచే సౌట్స్ అండ్ గైడ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రపతి రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంపుకు ఎంపికై సర్టిఫికేట్లు పొందిన వారిలో వి. సంజీతా రెడ్డి, కె. వర్షిణి, ఎ. స్నిగ్ధా శ్రషాంత్, డి. హంసిని, ఇ. రిషికా రెడ్డి, ఎ. హర్షికా రెడ్డి, జిహానత్, ఇ. సమంత ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పవర్‌లూమ్స్ డెవలప్మెంట్

## - కార్పోరేషన్ చైర్మన్‌గా గూడూరి ప్రవీణ్ నియామాకం



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పవర్‌లూమ్స్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా సిరిసిల్లకు చెందిన గూడూరి ప్రవీణ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పద్మశాలి ముద్దుబిడ్డ ప్రవీణ్‌ను కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. పవర్‌లూమ్స్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎంపికయిన ప్రవీణ్‌కు టిఆర్ఎస్ పార్టీ నేతలు అభినందనలు తెలిపారు. టిఆర్ఎస్ పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి ఆద్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అద్యక్షులు గడ్డం నర్సయ్య, నాయకులు మ్యాన రవి, కొమిరె సంజీవ్, దార్నం లక్ష్మినారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తనను కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు ప్రవీణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సాయం

**ధర్మపురి, ప్రభాతవార్త :**
గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి నది పొంగిపొర్లగా గోదావరితీరాన ఉన్న వరద



బాధితులలో నిరుపేదలైన 20 కుటుంబాలకు స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయాన్ని అందించారు. 20 మంది బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 3500 విలువ గల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇందారపు రామకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫండ్ ద్వారా బాధితులకు సాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిసి మెంబర్ జక్కు రవీందర్, లయన్స్ క్లబ్ బాధ్యులు పైడి మారుతి, సిరుపతి, ఇందారపు రామన్న, సంగనభట్ల దినేష్, రంగ శంకరయ్య, వెంకటేశ్వర్‌రావు, ఇందారపు రాంకిషన్, జక్కు దేవేందర్, గుడిశెట్టి రవీందర్, సంగి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగు నిర్మూలనపై అవగాహన సదస్సు

**రుద్రంగి, ప్రభాతవార్త :**
జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రుద్రంగి



మండల కేంద్రంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లకు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మసూద్ అహ్మద్ మాట్లాడుతూ 1-9 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఈ నెల 15న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని సూచించారు.

## నేడు బండపల్లిలో ప్రతిమ ఫౌండేషన్ వారి శుద్దజల కేంద్రం ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని బుధవారం ప్రతిమ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని వికాస్‌రావు ప్రారంభిస్తున్నట్లు బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బండపల్లి గ్రామంలో సురక్షిత మంచినీటి ప్లాంట్‌ను ఎంపీటీసీతో పాటు ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు కౌశిక్ స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలందరికీ సురక్షిత మంచినీరు అందించేందుకు ఈ శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు మార్త సత్తయ్య, కటకం చంద్రయ్య, నారాయణరెడ్డి, అంబాల శ్రీకాంత్, బాబు, ప్రతిమ ఫౌండేషన్ సిబ్బంది దారం రాజిరెడ్డి పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

**చందుర్తి, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రాంతానికి చొచ్చుకొని వచ్చి నైజాం కబంధ హస్తాల్లోంచి ప్రజలను బంధవిముక్తులను చేసిన ఘనత సర్దార్ వల్లభభాయ్ పటేల్‌దే అని బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ అన్నారు. మంగళవారం



స్థానిక బస్టాప్ ఆవరణలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ విమోచన దినం కేవలం సర్దార్ పటేల్ వల్లనే సాధ్యమైందని, తెలంగాణ ప్రజానీకం స్వేచ్ఛా వాయువులు పీల్చిన విమోచన దినంలో పటేల్ పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, నాయకులు సిర్రం తిరుపతి, పెరుక గంగరాజు, పత్తిపాక బాలు, బొడ్డు రాజేష్, బందెల వెంకటేష్, ప్రశాంత్, అత్తెన మహేందర్, మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**
ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మసూద్



అహ్మద్ అన్నారు. ఈ నెల 15వ తేదీ జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి, రుద్రంగి మండలంలో 12,400 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చందుర్తి, రుద్రంగి మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు అందే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ ది వార్మింగ్ డే సందర్బంగా అంగన్వాడి టీచర్స్‌కు ట్రైనింగ్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని పిఎచ్‌సి లో అంగన్వాడీ టీచర్స్ కి (ఎన్‌డిడి) నేషనల్ ది వార్మింగ్ డే సందర్బంగా అంగన్వాడీ టీచర్స్ కు ట్రైనింగ్ ఇచ్చారు.తర్వాత పోషణమాసం సందర్భంగా పిఎచ్‌సి లో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిఎం,ఎచ్‌ఓ డిస్టిక్ మెడికల్,హెల్త్ ఆఫీసర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ లవకుర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీధర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి

**- ఆధ్య ఫౌండేషన్ చైర్మన్ మోహన్**

**చందుర్తి, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు తనవంతు కృషిచేస్తానని వేములవాడ నియోజకవర్గంలోని నిరుద్యోగ



యువతకు ఉద్యోగ అవకాశాల కోసం త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోహన్ గోలి అన్నారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం నిరుద్యోగ యువతతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ గోలి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు లేక , ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతూ ఇబ్బందులు పడుతున్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆధ్య ఫౌండేషన్ ద్వారా కృషిచేస్తామన్నారు. చదువుకున్న ప్రతిఒక్కరూ ఉద్యోగం చేయాలని ఆశయంతో త్వరలో చేపట్టబోయే మెగా జాబ్ మేళాకి ప్రతిఒక్కరూ హాజరై వారి భవిష్యత్తుకు మార్గం వేసుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. ఇందుకు తమవంతు కృషి ఉంటుందన్నారు.

## మూఢనమ్మకాలను విశ్వసించవద్దు

**ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించిన భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్**

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
మూఢనమ్మకాలను విశ్వసించవద్దని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ విద్యార్థులకు సూచించారు.గొల్లపల్లి మండల



కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ మల్లయ్య ఆధ్వర్యంలో ర్యాగింగ్ అంతం మూఢనమ్మకాల నిర్మూలన అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడి సైన్స్ సైనికుల ముందుకు సాగాలని అన్నారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దొంగస్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని దయ్యాలు ,భూతాలు,మంత్రాలు పేరుతో నిలువుగా దోపిడి చేస్తున్నారని,విద్యార్థులు ఏది నిజం ఏది అపోహనో వాస్తవిక విషయం తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శన నరేష్ నిర్వహించారు.కత్తిని కడుపులోకి దించుకోవడం,నీటిలో రంగులు సృష్టించడం,ఇసుక నుండి కాయిన్స్ తీయడం,నోట్లో మంటలు లేపడం,విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం,ఇనుప చువ్వ నాలుకకు గుచ్చుకోవడం,వేపాకులతో నీటితో మంటలు లేపడం,ఉరితాడు మాయం చేయడం,ఇంకా అనేక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మినరల్ వాటర్

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యం కోసం ముంజ శ్రీనివాస్ జ్ఞాపకార్థం అతని తమ్ముడు అశోక్‌గౌడ్ మినరల్ వాటర్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని తాను ముందుకు వచ్చి వాటర్ క్యాన్ ఏర్పాటుచేసి ఎన్ని సంవత్సరాలైనా తానే తాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. సందర్భంగా విజయ్, శివ, రమేష్, హెచ్ఎం వాణి తదితరులు అశోక్ ను అభినందించారు.

# తెలంగాణ విమోచన ప్రదాత సర్ధార్ వల్లభాయ్ పటేల్

**-- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తెలంగాణ విమోచన ప్రదాత సర్ధార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో భారతదేశ మాజీ హోంమంత్రి సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ.... బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికి తెలంగాణ ప్రాంతంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని జిల్లాలు హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాజు పరిపాలనలో ఉన్నాయన్నారు. కాగా నిజాం ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సైన్యం రజాకార్లు వారికి కాసిం రజ్వీని సేనాధిపతిగా చేసి వారి నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానంలో అనేక రకాల అక్రమాలకు, ఆకృత్యాలకు పాల్పడడం జరిగిందని తెలిపారు. వీరి ఆకృత్యాలు మితిమీరి పోవడంతో అప్పుడు కేంద్ర హోం మంత్రిగా ఉన్న సర్ధార్ వల్లభాయ్ పటేల్ స్పందించి నిజాం రాజును లొంగిపోమని హెచ్చరించారు. కానీ నిజాం రాజు పాకిస్తాన్‌లో లేదా సొంత దేశంగా ఉండాలని ప్రయత్నించడం జరిగిందని పేర్కొన్నారు. అప్పుడు సర్ధార్ వల్లభాయ్ పటేల్ సెప్టెంబర్ 13, 1948 ఆపరేషన్ పోలో పేరిట సైనిక బలగాలను హైదరాబాద్‌కు పంపడం జరిగిందన్నారు. భయపడిన రాజు సెప్టెంబర్ 17, 1948 న ఈ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ పోలో ప్రారంభించిన రోజున వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి వారి సేవలను గుర్తు చేసుకోవడం జరగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల రాజ్‌కుమార్, పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్ప మధు, ఇటుకల స్వరూప, మోతి స్వామి, జానీ, అశోక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావుల, కైలాష్ కోటి గణేష్, నిరూపారాణి, రాము, రామస్వామి, విష్ణు, అన్నమయ్య, జీడి అరుణ, కేశ స్వరూప, శ్రీనివాస్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-- విఆర్ఏల అధ్యక్షులు డేవిడ్ రాజ్**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తెలంగాణలో గ్రామ సేవకులుగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామ విఆర్ఏల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి విఆర్ఏల అధ్యక్షులు డేవిడ్ రాజ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు విఆర్ఏల సంఘం పిలుపు మేరకు, విఆర్ఏల సంఘం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిందని, కేశవపట్నం పోలీసులు మండల విఆర్ఏలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ గ్రామ సేవకులుగా విధులు నిర్వహిస్తున్న విఆర్ఏలు సుమారు 50 రోజుల పాటు సమ్మె చేస్తున్న వారి న్యాయమైన కోరికలను సమస్యలను పరిష్కరించడకుండా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని రాష్ట్ర సంఘం పిలుపునివ్వడంతో పోలీసులచే అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ స్పందించి విఆర్ఏల న్యాయమైన కోర్కెలను సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. అరెస్టు అయిన వారిలో విఆర్ఏల సంఘం మండల నాయకులు ఇలియాజ్, శ్రీనివాస్, రాజు, శ్రీకాంత్, రాజారాం, ఐలయ్య, రాజు పాల్గొన్నారు.



## గ్రామస్థులు అధైర్య పడకూడదు

**-- జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

గ్రామస్థులు అధైర్య పడకుండ మనోధైర్యంతో ఉండాలని శంకరపట్నం జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కరీంపేట గ్రామంలో జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య, శంకరపట్నం జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... కరీంపేట గ్రామంలో సీజనల్‌గా జ్వరాలు సంభవిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గ్రామ ప్రజలు నివాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, పౌష్టికాహార ఆహారాన్ని తీసుకుని వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. సిఎం కేసీఆర్ కార్పొరేట్ వైద్యశాలల కంటే మెరుగైనా వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సుస్థిగా ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి వైద్య పరీక్షలు చేయించుకుంటే ఉచితంగా వైద్య పరీక్షలు మందులు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య, ఎంపిటిసి గాండ్ల తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్, వైద్య బృందం తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

స్థానిక రేకుర్తి సాన్వి జూనియర్ డిఫెన్స్ కళాశాలలో టిపిఏ, అలియాన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎజ్రా మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీవితంలో ఎన్నో అటుపోట్లు ఎదురవుతాయని వాటన్నింటిని సమయస్ఫూర్తితో ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఇప్పటి వరకు గొప్పవాళ్లుగా ఎదిగిన వారందరూ ఎన్నో సమస్యలను ఎదుర్కొన్న వారేనని గుర్తు చేశారు. క్షణకాలం ఆవేశం, బాధ, వేదన, ప్రేమ, వైఫల్యాలతో ప్రపం చంతో ప్రతి నాలుగు సెకండ్లకు ఒకరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ప్రతి ఏటా 10 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతుండగా భారతదేశంలో 1,35,000 మంది తమ జీవితాలను అర్థాంతరంగా చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వర్, కళాశాల యాజమాన్యం సిరిపురం ప్రసాద్, ఎర్రంశెట్టి మునీందర్, రిటైర్డ్ తహశీల్ధార్ విశ్వాముకాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వార్డు సభ్యులపై డిపిఓ కు ఫిర్యాదు చేసిన ఉప సర్పంచ్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

గ్రామ సభలకు సక్రమంగా హాజరు కావడం లేదని జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వార్డు సభ్యులపైన కరీంనగర్ డిపిఓ కు పాపయ్యపల్లి ఉప సర్పంచ్ వజ్జపెల్లి కవిత రాజు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయితీ సర్వసభ్య సమావేశానికి ఎన్నిసార్లు ఆహ్వానం పంపిన సమావేశానికి గైర్హాజరవుతూ సమావేశానికి ఎన్నిసార్లు ఆహ్వానం పంపిన సమావేశానికి గైర్హాజరవుతూ పాలకవర్గ సమస్యలు పట్టించుకుని ముగ్గురు వార్డు సభ్యులపై పాపయ్యపల్లి ఉప సర్పంచ్ వజ్జపల్లి కవిత రాజు, కరీంనగర్ జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పాపయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకినపల్లి స్వరూప, గుండెకారి సరోజన, శనిగరపు స్రవంతిలు దాదాపు ఐదు నుంచి ఏడు నెలలు ఏ ఒక్క సమావేశానికి హాజరు కాలేదని, పంచాయితీరాజ్ చట్టం ప్రకారం వీరు వార్డు సభ్యులుగా అనర్హులని, వీరిని అనర్హులుగా గుర్తించి సస్పెండ్ చేయాలని ఉప సర్పంచ్ జిల్లా పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

*మల్యాల, ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్స వం జరపడానికి నిర్ణయించడం హర్షనీయమని మండల బిజెపి నాయకులు



పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నిజం వ్యతిరేక పోరాటంలో నాయకత్వం వహించిన చాకలి ఐలమ్మ విగ్రహానికి, తెలంగాణ ప్రాంతానికి విముక్తికై సర్ధార్ వల్లాభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో ప్రారంభించిన రోజు సందర్భంగా పటేల్ చిత్రపటానికి వారు ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ సవాల్, నాయకులు మల్లేశం, సురేష్, ఎంపిటిసిలు రాచర్ల రమేష్, నాయకులు చక్రం, కెల్లేటి రమేష్, గాండ్ల శ్రీనివాస్, నీలం రవి, ఉప్పుల మధు, గడ్డం నడిపి మల్లేశం, కందుల వినోద్, శివ, అక్షయ్, రాజేందర్, శ్రీనివాస్, విక్రం, లింగారెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యం సర్పంచ్ ముంజ వసంత

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

గ్రామ ప్రజల ఆరోగ్యమే తన లక్ష్యమని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని రోగాలను తరిమికొట్టాలని సర్పంచ్ ముంజ వసంత వెంకటేశం గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం గ్రామంలో దోమల నివారణ కోసం క్లోరినేషన్ పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వసంత వెంకటేశం మాట్లాడుతూ.... గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలంటే నివాస గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వ లేకుండా, దోమల నివారణకు తమ వంతు కృషి చేసి, ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలే ప్రమాదం ఉన్నందున, గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

